RNI:TS-28-0030298

తెలంగాణ

డైలి న్యూస్ ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 242 గురువారం, సెప్టెంబర్ 17, 2026 , పేజీలు - 06 వెల : 3/-

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

హైదరాబాద్‌ను నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నాం





హైదరాబాద్, సెప్టెంబర్ 16 : హైదరాబాద్‌ను పర్యాటకంగానే కాకుండా నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఇప్పటికే హార్వర్డ్, ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ, వీఐ, లండన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ తమ ఆఫ్ షోర్ క్యాంపస్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు అంగీకరించాయని సీఎం తెలిపారు. భారత్ ఫ్యూచర్ సిటీని నెట్ జీరో సిటీగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పుకొచ్చారు. ఈరోజు (బుధవారం) అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డితో సింగపూర్ వాణిజ్య – పరిశ్రమల మంత్రిత్వ శాఖకు చెందిన ఇంధన వాణిజ్య విభాగం శాశ్వత కార్యదర్శి అగస్టిన్ లీ సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై సీఎంతో వారు చర్చించారు.తెలంగాణలో సెమీ కండక్టర్ల పరిశ్రమ ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నట్లు సింగపూర్ ప్రతినిధులు తెలిపారు. మూసీ పునరుజ్జీవనం, ఫ్యూచర్స్ సిటీ అభివృద్ధి అంశాలను సింగపూర్ ప్రతినిధులకు సీఎం వివరించారు. తొలిదశలో మూసా, ఈసా నదుల సంగమం గాంధీ సరోవర్ వరకు మూసీ పునరుజ్జీవనం చేపట్టనున్నట్లు

■ మూసా, ఈసా నదుల సంగమం గాంధీ సరోవం వరకు మూసీ పునరుజ్జీవనం

■ పెట్టుబడులకు అన్నిరకాలుగా సహకరిస్తాం..

వివరించారు. రివర్ ఫ్రంట్ అభివృద్ధితో పాటు, రాత్రి వేళా.. రాబడి పెంచేలా (నైట్ ఎకానమీ) ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడంతో పాటు, రాష్ట్ర అభివృద్ధికి ఆర్థిక పరమైన సహకారం అందించాలని సింగపూర్ ప్రతినిధులను సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.పెట్టుబడులకు అన్నిరకాలుగా సహకరిస్తాం..రాష్ట్రంలో పెట్టుబడులకు అన్నిరకాలుగా తమ ప్రభుత్వం సహకరిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. పెట్టుబడులపై సానుకూలంగా సింగపూర్ ప్రతినిధులు స్పందించారు. ఈ సందర్భంగా సింగపూర్ ప్రతినిధులను ఫ్యూచర్ సిటీలో డిసెంబర్‌లో నిర్వహించే తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు ముఖ్యమంత్రి ఆహ్వానించారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారు రామకృష్ణారావు, దక్షిణాసియా సీనియర్ డైరెక్టర్ డాక్టర్ ఫ్రాన్సిస్ చోంగ్, కాన్సుల్ – జనరల్ విలియం చిక్, ఇతర సింగపూర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 17 వేడుకలు: కేంద్ర ఉత్సవాలకు ఉపరాష్ట్రపతి



హైదరాబాద్ :విమోచన దినోత్సవ వేడుకలకు ఉపరాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. సెప్టెంబర్ 17న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే కేంద్ర ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి, సీఏపీఎఫ్ బలగాల పరే డ్‌ను పరిశీలించనున్నారు. గత కొన్నేళ్లుగా సెప్టె ంబర్ 17న హైదరాబాద్‌లో కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఈ వేడుకలు నిర్వహిస్తోంది. తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా, కేంద్ర మంత్రులు గజేంద్రసింగ్ షెకావత్, జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కుమార్ తదితరులు కార్య క్రమానికి హాజరుకానున్నారు. సాంస్కృతిక కార్య క్రమాలు కూడా నిర్వహించనున్నారు.ఇదే సమ యంలో రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17ను 'తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం'గా నిర్వహి స్తోంది. హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్స్‌లో జరిగే రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు. 32 జిల్లాల కేంద్రాల్లో మంత్రులు, ప్రభుత్వ సల హాదారులు, ప్రజాప్రతినిధులు జెండా ఎగురవేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరి ంచనున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పట్టణ స్థానిక సంస్థలు, గ్రామపంచాయతీల్లోనూ జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూని యన్‌లో విలీనమైంది. ఈ రోజును ఏ పేరుతో నిర్వహించాలన్న దానిపై తెలంగాణలో కొన్నేళ్లుగా రాజకీయ భేదాభిప్రాయాలు ఉన్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం 2022, 2023లో 'జాతీయ సమైక్యతా దినోత్సవం'గా నిర్వహిం చగా. కాంగ్రెస్ ప్రభుత్వం 2024 నుంచి 'ప్రజా పాలన దినోత్సవం'గా నిర్వహిస్తోంది. కేంద్ర ప్రభుత్వం మాత్రం 'హైదరాబాద్ విమోచన దినోత్సవం'గా వేడుకలు నిర్వహిస్తోంది.

తిరుమలలో ముఖ్యమంత్రి చంద్రబాబు

రెండో రోజు పర్యటన

తిరుమల: తిరుమలలో ముఖ్యమంత్రి చంద్ర బాబు రెండో రోజు పర్యటన కొనసాగుతోంది. పర్యటనలో భాగంగా పలు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో సీఎం పాల్గొన్నారు. తొలుత వైకుంఠం క్యూ కా ంప్లెక్స్ వద్ద పిలిగ్రిమ్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ప్రారంభించారు.ఈవీ బస్సులు ప్రారంభించనున్న సీఎం: అనంతరం తిరుమలలో సీఎం చంద్రబాబు ఉచిత ధర్మ రథం బస్సులను ప్రారంభించారు.



రిలయన్స్, భారత్ బయోటెక్ సంస్థలు ఈవీ బస్సులను తిరుమల తిరుపతి దేవస్థానానికి విరాళంగా అందించాయి. ఈ ఈవీ బస్సులను నారాయణ గిరి ఉద్యానవనాల వద్ద సీఎం జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం సీఎం చంద్రబాబు బస్సులో కొద్ది దూరం ప్రయాణించారు. నారాయణగిరి ఉద్యానవనాల నుంచి ఎస్వీ మ్యూజియం వరకు బస్సులో ఆయన ప్రయాణం సాగింది. ఆ తర్వాత టీటీడీ ఆధునికీకరించిన ఎస్వీ మ్యూజియాన్ని చంద్రబాబు ప్రారంభించారు. మ్యూజియంలో కళాఖండాలు ఉన్నాయి. ఈ కార్యక్రమాల్లో సీఎం చంద్రబాబుతో పాటు ఈవో రవిచంద్ర, అదనపు ఈవో వెంకయ్యచౌదరి, బోర్డు సభ్యులు పాల్గొన్నారు.తిరుమల విశిష్టతను భక్తులు తిలకించేలా శ్రీవారి నిత్య కైంకర్యాలు, పూజా కార్యక్రమాలు త్రీడీ వీడియో ప్రదర్శన కోసం సెంటర్? ఏర్పాటు చేశారు. మంత్రులు ఆనం, అనగానితో కలిసి సీఎం ఎక్స్‌పీరియన్స్ కేంద్రాన్ని దర్శించారు. వర్చువల్ రియాలిటీలోనూ తిరుమల దర్శన్‌ను సీఎం చంద్రబాబు తిలకించారు.

వాయు కాలుష్యంతో 'బలవన్మరణం' ఆలోచనలు రెట్టింపు



రోజురోజుకి పెరిగిపోతున్న వాయు కాలు ష్యం కారణంగా బలవన్మరణానికి పాల్పడే ఆలోచనలు పెరుగుతున్నాయని ఓ తాజా అధ్యయనం వెల్లడించింది. గాలిలోని సూక్ష్మ ధూళి కణాలు నైట్రోజన్ డయాక్సైడ్‌వల్లనే అత్యధిక ముప్పు పొంచి ఉందని తెలిపింది. వాయు కాలుష్య కారకాలకు గురికావడం వల్ల బలవన్మరణాల రేటు పెరిగే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు గుర్తించారు. యూకేలోని క్వీన్స్ యూనివర్సిటీ బెల్ఫాస్ట్‌కు చెందిన పరిశోధనా బృందం ఈ అధ్యయనాన్ని నిర్వ హించింది. వాయు కాలుష్యం బలవన్మ రణాలపై ఎలాంటి ప్రభావం చూపుతుందనే అంశంపై పరిశీలించిన 29 అధ్యయన ఫలి తాలను ఈ బృందం లోతుగా విశ్లేషించింది. తాజాగా 'జర్నల్ ఆఫ్ ఎపిడెమియాలజీ అండ్ కమ్యూనిటీ హెల్త్' అనే వైద్య పత్రికలో ఈ వివరాలు ప్రచురితమయ్యాయి. అయితే, బలవన్మరణ నివారణ వ్యూహాల్లో పర్యావరణ మార్పులను ప్రధాన కారకాలుగా పరిగణి ంచాల్సిన ఉందని పరిశోధకులు తెలిపారు.

కేసీఆర్ ఫాంహౌస్ భూములపై విచారణ..

30 రోజుల్లో నివేదిక:

■ ఫామ్‌హౌస్‌లో 388 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని ఆరోపణ

■ నెల రోజుల్లో విచారణ పూర్తి చేయాలని అధికారులకు సూచన

■ ప్రభుత్వ భూమిని నిరుపేదలకు పంచుతామని సీఎం ప్రకటన

■ కల్వకుంట్ల కుటుంబానికి 439 ఎకరాలు ఉన్నాయని వెల్లడి



హైదరాబాద్, సెప్టెంబర్ 16 : మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు చెందిన ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌పై సమగ్ర విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. బుధవారం శాసనసభలో మాట్లాడిన ఆయన, ఈ విచారణను 30 రోజుల్లోగా పూర్తి చేసి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు.కేసీఆర్‌కు 700 ఎకరాల ఫామ్‌హౌస్ ఉందో లేదో నిగ్గుతేల్చాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అందులో 388 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, ఈ విషయాన్ని కేసీఆర్ ఎందుకు వెల్లడించలేదని ఆయన ప్రశ్నించారు. విచారణలో ఆ భూమి ప్రభుత్వానిదని తేలితే, దాన్ని నిరుపేదలకు పంచిపెడతామని సభలో స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కల్వకుంట్ల కుటుంబానికి ఉన్న భూముల వివరాలను కూడా రేవంత్ రెడ్డి వెల్లడించారు. కేసీఆర్ కుటుంబానికి సిద్దిపేటలో 67.5 ఎకరాలు, కేటీఆర్ కుటుంబానికి 123 ఎకరాలు, హరీశ్‌రావు కుటుంబానికి 30 ఎకరాలు, కవిత కుటుంబానికి 37 ఎకరాల భూమి ఉన్నట్లు తెలిపారు. తొమ్మిది జిల్లాల పరిధిలోని 24 మండలాల్లో కల్వకుంట్ల కుటుంబానికి మొత్తం 439 ఎకరాల భూమి ఉందని ఆయన పేర్కొన్నారు.జోగినపల్లి సంతోష్ కుమార్ కుటుంబానికి 79 ఎకరాలు, నవీన్ రావుకు 52 ఎకరాలు, కొండల్ రావుకు 48 ఎకరాల భూమి ఉందని వెల్లడించారు. కేటీఆర్ జన్వాడ ఫామ్ హౌస్‌పై తాను బాంబులు ఎందుకు వేస్తానని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. నేనేమైనా బిన్ లాడెన్‌నా అని ఆయన ఈ సందర్భంగా ఎద్దేవా చేశారు.

ఇంధన పొదుపుతో దేశానికి

మరింత భద్రత



హైదరాబాద్, సెప్టెంబర్ 16:

ఇంధన సామర్థ్యమే మరో విద్యుత్ కేంద్రమని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. విద్యుత్ ఉత్పత్తితో పాటు విద్యుత్ పొదుపుపైనా దృష్టి సారించాలని తెలిపారు. (బుధవారం) ఉద యం హెచ్ఐసీసీ నోవాటెల్ హోటల్‌లో జరిగిన – ఎనర్జీ ఎఫిషియెన్సీ కౌన్సిల్ నిర్వహించే 25వ 'ఎనర్జీ ఎఫిషియెన్సీ సమ్మిట్-2026' కార్యక మానికి భట్టి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉత్పత్తి చేసే విద్యుత్ కంటే అవసరం లేకుండా పొదుపు చేసే విద్యుత్ యూనిటే చౌకైనదని చెప్పుకొచ్చారు. ఇంధన సామర్థ్యాన్ని కేవలం పర్యావరణ బాధ్యతగా చూడొద్దని.. ఇంధన సామర్థ్యం ఆర్థిక పోటీతత్వాన్ని పెంచే వ్యూహమని తెలి పారు.మెరుగైన మోటార్లు, శీతలీకరణ వ్యవస్థల తో విద్యుత్ వినియోగాన్ని తగ్గించాలని డిప్యూటీ సీఎం సూచించారు. స్మార్ట్ ఎనర్జీ మేనేజ్‌మెం ట్‌తో విద్యుత్ వృథాను అరికట్టాలన్నారు. ప్రతి మెగావాట్ విద్యుత్ డిమాండ్ తగ్గితే విద్యుత్ వ్యవస్థపై ఒత్తిడి తగ్గుతుందని తెలిపారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణలో విద్యుత్ డిమాండ్ మరింత పెరుగుతుందన్నా రు. పరిశ్రమలు, తయారీ, డేటా సెంటర్లు, లైఫ్ సైన్సెస్, ఎలక్ట్రానిక్స్ రంగాలకు మరింత విద్యుత్ అవసరమని వెల్లడించారు. తక్కువ పీక్ డిమాండ్‌తో విద్యుత్ ఉత్పత్తి, ట్రాన్స్‌మిషన్‌పై ఒత్తిడి తగ్గుతుందని అన్నారు. ఇంధన పొదుపుతో దేశానికి మరింత ఇంధన భద్రత ఏర్పడుతుందని చెప్పారు.

తహసీల్దార్ కార్యాలయాల నిర్మాణం కోసం

టెండర్లు పిలిచాం



హైదరాబాద్, సెప్టెంబర్ 16 :

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు (బుధవారం) ప్రారంభమయ్యాయి. తహసీ ల్దార్ కార్యాల యాల గురించి సభలో చర్చ జరిగింది. సభ్యులు అడిగిన ప్రశ్నలకు తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమాధానం ఇచ్చారు. చాలా చోట్ల తహసీల్దార్ కార్యాల యా లు అద్దె భవనాల్లో నడుస్తున్నాయని ప్రస్తావించారుకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ. 640 కోట్లతో కొత్త ఎమ్మార్వో భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని మంత్రి వెల్లడించారు. ఇప్పటికే తహసీల్దార్ కార్యాలయాలను నిర్మించడం కోసం టెండర్లు పిలిచామని చెప్పుకొచ్చారు. అవసరమైన ప్రాంతాల్లో ఎమ్మార్వో, ఆర్డీవో కార్యాలయాలను నిర్మిస్తామని స్పష్టం చేశారు. ఆదిలాబాద్‌లో నిర్మాణంలోని కార్యాలయాన్ని త్వరగా నిర్మించి ప్రారంభిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

టైర్-2 నగరాల్లో ఐటీ టవర్లు కూడా

ఏర్పాటు చేశాం



న్యూఢిల్లీ:భారత నగరాలను ప్రజల కోసం ఎలా ఉపయో గించుకోవాలనే అంశంపై న్యూఢిల్లీలో జనాగ్ర హ నిర్వహించిన 'షెహెరోన్ పే చర్చ'లో బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. అనంతరం ఇండియా హ్యాబిటాట్ సెంటర్‌లో ఉన్న భారత్ఎక్స్‌పీరియెన్షి యల్ సెంటర్‌ను కేటీఆర్ సందర్శించారు. ప్రజా ప్రయోజనం కోసం ఏఐ పరిష్కారాలపై పని చేస్తున్న వివిధ సంస్థల ప్రతినిధులతో కేటీఆర్ మాట్లాడారు.ఎ ర్లమెంటేరియన్లు మహువా మాజీ, ఎస్ నిరంజన్ రెడ్డి, జనాగ్రహ సీఈవో శ్రీకాంత్ విశ్వనాథన్‌లతో జరిగినప్యానెల్ చర్చలో బీఆర్ఎస్ హయాంలో తెలంగాణలో అనుసరిం చిన ఉత్తమ విధానాలు, పద్ధతుల గురించి కేటీఆర్ మాట్లాడారు. నగర పాలక సంస్థలకు నిధుల లభ్యత అనేది ఒక పెద్ద చాలెంజ్ అని... మన నగరాలను వేధిస్తున్న సమస్యలను పరిష్క రించడానికి వినూత్నమైన, అందరినీ కలుపు కుపోయే పరిష్కారాలు అవసరమని ఈ సందర్భ ంగా కేటీఆర్ అభిప్రాయపడ్డారు.ఈ కార్యక మంలో హైదరాబాద్‌పై భారాన్ని తగ్గించేందుకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు, ప్రాజెక్టుల గురించి కేటీఆర్ వివరించారు. ప్రతీ జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేయడం వంటి కొన్నికార్యక్రమాలను మా ప్రభుత్వం చేపట్టింది.. అదేవిధంగా అనేక ద్వితీయ శ్రేణి (టైర్-2) నగరాల్లో ఐటీ టవర్లను కూడా ఏర్పాటు చేశామన్నారు.పట్టణ రవాణా, ప్రజా రవాణ వ్యవస్థల గురించి కేటీఆర్ మాట్లాడుతూ.. హై స్పీడ్ రైలు నెటవర్క్‌లను మెరుగుపరచడంపై ప్రభుత్వాలు దృష్టి సారిస్తే, అది పెద్ద నగరాలపై భారాన్ని తగ్గించడంలో తప్పకుండా సహాయపడుతుందని పేర్కొన్నారు. రాబోయే దశాబ్దంలోనే ఈ ప్రక్రియ మొదలవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

అంబేడ్కర్‌ను కల్పిత నాయకుడిగా పేర్కొనడం సిగ్గుచేటు

- అంబేడ్కర్ వ్యతిరేక పుస్తక ఆవిష్కరణను అడ్డుకుంటాం
- అమరప్రసాద్‌ను వెంటనే అరెస్టు చేయాలి.. మంచన్ పల్లి శ్రీనివాస్



పరిగి, సెప్టెంబర్ 17 (తెలంగాణ డైలీ న్యూస్) : డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్‌పై కల్పిత నాయకుడంటూ పుస్తకం రాసిన అమరప్రసాద్‌ను వెంటనే అరెస్టు చేయాలని మంచన్ పల్లి శ్రీనివాస్ (అంబేడ్కర్ జాతీయ అవార్డు గ్రహీత, పఆర్టీయూ పరిగి మండల శాఖ అధ్యక్షులు, అంబేడ్కర్ విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి) డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా మంచన్ పల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ?భారతదేశంలో కుల, మత, ప్రాంతీయ భేదాలు లేకుండా ప్రతీ సమస్యకు పరిష్కారం చూపిన ప్రపంచ మేధావి అంబేడ్కర్ అని ఆయన కొనియాడారు. ఆయన పుట్టినరోజును ఐక్యరాజ్యసమితి 'వరల్డ్ నాలెడ్జ్ డే'గా గుర్తిస్తే, మన దేశంలో మాత్రం హిందూ మనువాద భావజాలంతో దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం 'దళిత హిందూ సంఘం' పేరుతో దళితుల చేతనే అంబేడ్కర్‌పై దాడులు చేయిస్తున్నారని, నిజమైన దళిత సంఘాలు దీన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.రాజకీయ నాయకులు కేవలం ఓటు బ్యాంకు కోసమే అంబేడ్కర్‌ను వాడుకుంటున్నారని శ్రీనివాస్ విమర్శించారు. గతంలో ప్రధాని నరేంద్ర మోదీ, ఇందిరా గాంధీ వంటి వారు అంబేడ్కర్ రాజ్యాంగం వల్లనే తాము ఈ స్థాయికి వచ్చామని చెప్పారని, అలాగే తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కూడా ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అసెంబ్లీలో తెలిపారని గుర్తుచేశారు. 1919లో జన్మించి ఎన్నో ఉన్నత చదువులు, పోరాటాలు చేసి, 'ది ప్రాబ్లమ్ ఆఫ్ రూపీ' గ్రంథం ద్వారా ఆర్థిక వ్యవస్థకు రూపం ఇచ్చిన మహనీయుడు అంబేడ్కర్ అని తెలిపారు. అలాంటి వ్యక్తిని 'కల్పిత నాయకుడు' అని అమరప్రసాద్ పుస్తకం రాయడం సిగ్గుచేటన్నారు. ఈ పుస్తక ఆవిష్కరణ ఈ నెల 18న జరగనుందని, దీన్ని రాజ్యాంగబద్ధంగా అడ్డుకోవాలని కోరారు.దళిత మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి అమరప్రసాద్‌ను అరెస్టు చేయాలని, ఆ పుస్తకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మరియు వివిధ విద్యార్థి సంఘాలతో కలిసి ప్రెస్‌క్లబ్‌ను ముట్టడిస్తామని, ఆ తర్వాత జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



పరిగి, సెప్టెంబర్ 16 (తెలంగాణ డైలీ న్యూస్) పరిగి మండలం మాదారం గ్రామానికి చెందిన కామని మల్లయ్య ఆకస్మిక మరణం ఆ కుటుంబాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టింది. కష్టకాలంలో ఆ కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో గ్రామ సర్పంచ్ బోయిని రాములు, ఉపసర్పంచ్ నరేష్, గ్రామ యువకులు ముందుకు వచ్చి గొప్ప మనసు చాటుకున్నారు. మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం గ్రామస్తులు, యువకుల ఆధ్వర్యంలో మొత్తం రూ. 58,000, (ఇబై ఎనిమిది వేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని మల్లయ్య కుటుంబ సభ్యులకు అందజేసి, వారికి ధైర్యం చెప్పారు.

- మల్లయ్య మృతి బాధాకరం

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బోయిని రాములు, మాట్లాడుతూ...మన గ్రామానికి చెందిన కామని మల్లయ్య మృతి చెందడం చాలా బాధాకరం. వారి కుటుంబానికి ఈ కష్ట సమయంలో అండగా ఉండాల్సిన బాధ్యత మన అందరిపై ఉంది. గ్రామ యువకులు, పెద్దలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించడం మన గ్రామం యొక్క ఐక్యతకు నిదర్శనం. బాధిత కుటుంబానికి గ్రామ తరపున ఎల్లప్పుడూ అండగా ఉంటాం." అని తెలిపారు.

- దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు. - ఉప సర్పంచ్

ఉపసర్పంచ్ నరేష్ మాట్లాడుతూ... ఒక కుటుంబానికి ఆపద వస్తే ఊరంతా ఒక్కటవుతుంది అనడానికి ఈ ఘటనే నిదర్శనం. మల్లయ్య కుటుంబాన్ని ఆదుకోవడానికి ముందుకు వచ్చిన ప్రతి ఒక్క యువకుడికి, దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు.

మనం అందించిన ఈ ఆర్థిక సహాయం ఆ కుటుంబానికి కొంత ఉపశమ నం ఇస్తుందని ఆశిస్తున్నాం. అని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్ లో భారీగా పట్టుబడిన పీడీఎస్ బియ్యం

- అధికారులు, నాయకుల ప్రమేయంపై అనుమానాలు
- కాంగ్రెస్ నేతల కమిషన్ల దందాపై సంచలన ఆరోపణలు
- పేదల హక్కైన బియ్యం అక్రమాలను ఉపేక్షించేది లేదు..
- మాజీ జెడ్పీటిసి కోట్ల మహిపాల్ ముదిరాజ్



దౌల్తాబాద్, సెప్టెంబర్ 17 (తెలంగాణ డైలీ న్యూస్) : పేదల హక్కైన రేషన్ బియ్యం విషయంలో చిన్న స్థాయి దొంగల నుంచి పెద్దల వరకు ఎవరు అక్రమాలకు పాల్పడినా ఏ మాత్రం ఉపేక్షించకూడదని ప్రజలు హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా రేషన్ బియ్యం పంపిణీలో పారదర్శకత లోపిస్తోందని, నిరుపేదలకు చేరాల్సిన ఆహార భద్రతా బియ్యం అసాంఘిక శక్తులపరం అవుతున్నాయి. వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలంలో చోటుచేసుకున్న పీడీఎస్ రేషన్ బియ్యం అక్రమ రవాణా వ్యవహారం ఉమ్మడి జిల్లావ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. నిరుపేదల ఆకలి తీర్చాల్సిన ప్రభుత్వ బియ్యం అక్రమ మార్గంలో పక్కదారి పడుతుండటం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అడ్డుకుంటూ, పేదల నోటి కాడ కూడును లాక్కునేలా సాగుతున్న ఈ భారీ రేషన్ బియ్యం దందాపై మాజీ జెడ్పీటీసీ కోట్ల మైపాల్ ముదిరాజ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విలేకురుల సమావేశంలో మహిపాల్ ముదిరాజ్ మాట్లాడతూ.. అధికార యంత్రాంగం పాలకుల తీరును తీవ్రంగా తప్పుబ ట్టారు. నిరుపేదలకు పంపిణీ చేయాల్సిన బియ్యం బస్తాలు దళారుల చేతుల్లోకి వెళ్లడం వెనుక పెద్ద ఎత్తున కుట్ర జరుగుతోందని ఆయన ఆరోపించారు. ?దౌల్తాబాద్ మండలంలో ఎటువంటి నిఘా లోపంతో ఈ బియ్యం నిల్వలు పేరుకుపోయాయో అధికారులే సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. పేదల కోసం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ఒక్క బియ్యం గింజ కూడా అక్రమార్కులపరం కావడానికి వీలులేదని స్పష్టం చేశారు. ఈ అక్రమ రవాణా మూలాలు ఎక్కడో ఉన్నాయని, క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఈ దోపిడీని అడ్డుకోవడంలో సంబంధిత శాఖల అధికారులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శలు గుప్పించారు. అర్ధరాత్రి వేళల్లో ఎలాంటి తనిఖీలు లేకుండా ఇంత పెద్ద ఎత్తున బియ్యాన్ని తరలిస్తుండటం వెనుక రవాణా సిబ్బంది. స్థానిక వ్యవస్థల ప్రమేయం స్పష్టంగా కనిపిస్తోందని స్థానికంగా చర్చ జరుగుతోంది. ఈ మొత్తం వ్యవహారంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డితో పాటు దౌల్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులపై కమిషన్లకు సంబంధించిన తీవ్రమైన ఆరోపణలు వస్తున్నాయని కోట్ల మైపాల్ ముదిరాజ్ బలంగా ప్రస్తావించారు. ప్రజాధనం, పేదల రేషన్ బియ్యం అక్రమంగా తరలిపోతున్నట్లు వస్తున్న ఆరోపణలపై సంబంధిత వ్యక్తులు తక్షణమే స్పందించి ప్రజలకు వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కిచెప్పారు. కేవలం రాజకీయ విమర్శలకే పరిమితం కాకుండా, ఈ ఘటనపై అధికారికంగా సమగ్రమైన విచారణ జరిపించి వాస్తవాలను వెలికితీయాలని డిమాండ్ చేశారు. పేదల హక్కైన రేషన్ బియ్యం విషయంలో చిన్న స్థాయి దొంగల నుంచి పెద్దల వరకు ఎవరు అక్రమాలకు పాల్పడినా ఏ మాత్రం ఉపేక్షించే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు.రాష్ట్రవ్యాప్తంగా రేషన్ బియ్యం పంపిణీలో పారదర్శకత లోపిస్తోందని, నిరుపేదలకు చేరాల్సిన ఆహార భద్రతా బియ్యం అసాంఘిక శక్తులపరం అవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పట్టుబడిన ఈ భారీ బియ్యం బస్తాల వ్యవహారంపై అత్యున్నత స్థాయి సమగ్ర విచారణ జరిపించి, ఈ బియ్యం ఎక్కడి నుండి సేకరించారు, ఎక్కడికి తరలిపోతున్నాయనే మూలం, గమ్యం వివరాలను బహిరంగపరచాలని కోరారు. ఈ అక్రమ దందాలో భాగస్వాములైన బాధ్యులు ఎంతటివారైనా సరే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని, విచారణకు సంబంధించిన పూర్తి వివరాలను ఎటువంటి దాపరికం లేకుండా పారదర్శకంగా ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు.

పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను కొందరు అక్రమార్కులు తమ స్వార్థం కోసం వాడుకుంటున్న తీరును ప్రజలు తీవ్రంగా గమనిస్తున్నారని, ఈ అంశంపై స్పష్టమైన సమాధానం వచ్చే వరకు ప్రజాక్షేత్రంలో పోరాటం కొనసాగిస్తామని కోట్ల మైపాల్ ముదిరాజ్ స్పష్టం చేశారు. ఈ ఘటనతో దౌల్తాబాద్ మండలంలో ఒక్కసారిగా రాజకీయ వాతావరణం వేడెక్కిందని ఆయన తెలిపారు.

శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి హుండి లెక్కింపు

- హుండి లెక్కింపు వివరాలు.. వెల్లడించిన చైర్మన్ మైపాల్ రెడ్డి



కుల్కచర్ల, సెప్టెంబర్ (తెలంగాణ డైలీ న్యూస్) : పాంబండ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో నేడు శ్రీ స్వామివారి హుండిని అత్యంత భక్తిశ్రద్ధలతో విప్పడం జరిగింది. ఈ హుండి లెక్కింపు ద్వారా మొత్తం రూ. 3,67,060 (అక్షరాలా మూడు లక్షల అరవై ఏడు వేల అరవై రూపాయలు) ఆదాయం సమకూరినట్లు దేవాలయ చైర్మన్ మైపాల్ రెడ్డి, కార్యనిర్వహణాధికారి జి. బాలనర్సయ్య వెల్లడించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. భక్తులు స్వామివారిపై ఉన్న భక్తితో హుండి ద్వారా సమర్పించిన కానుకలు ఆలయ అభివృద్ధికి, భక్తులకు కల్పించే సౌకర్యాలకు పూర్తిస్థాయిలో ఉపయోగపడతాయని తెలిపారు. భక్తులందరి సహకారంతో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. అనంతరం కార్యనిర్వహణాధికారి, దేవాదా య శాఖ పర్యవేక్షకులు ప్రణీత్ కుమార్ మాట్లా డుతూ, హుండి లెక్కింపు ప్రక్రియ అత్యంత పారదర్శకంగా, పకడ్బందీ నిబంధనల ప్రకారం ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. దేవాదాయ శాఖ తరపున ఆలయాల అభివృద్ధికి అన్ని వేళలా తగిన సహకారాలు అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. ?ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీనయ్య, దేవాలయ అర్చకులు దశరథం, పాండు శర్మ, కమిటీ సభ్యులు సి. అంజిలయ్య, ఎం. ప్రభాకర్, కే. లక్ష్మి, చిన్న నర్సింలు, శ్రీ సాంబ శివాని సేవా సమితి సభ్యులు, దేవస్థాన సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను బాధితుడికి అందజేత



నవాబుపేట, సెప్టెంబర్ 17 (తెలంగాణ డైలీ న్యూస్) : పోలీసుల వేగవంత మైన స్పందనతో దక్కిన సాంకేతిక విజయం సీఈఐఆర్ పోర్టల్ వినియోగంపై పోలీసుల ప్రత్యేక అవగాహన మహబూబ్ నగర్ జిల్లా నవాబుపేట మండల పరిధిలో పోలీసులు మరోసారి తమ బాధ్యతను చాటుకున్నారు. సాంకేతిక పరిజ్ఞా నాన్ని ఉపయోగించి బాధితులు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను విజయవంతంగా ట్రేస్ చేసి, వారికి సురక్షితంగా అప్పగించారు. ఈ ఘటన స్థానికంగా పోలీసుల పనితీరుపై ప్రశంసలు కురిసేలా చేసింది. నవాబుపేట మండలం పోమల్ గ్రామానికి చెందిన కొందుటి రామకృష్ణ అనే వ్యక్తి, గతంలో 2026 సంవత్సరం ఏప్రిల్ 10వ తేదీన తన స్వగ్రామం పోమల్ నుండి మోటార్ సైకిల్‌పై కొల్లూరుకు బయలుదేరారు. మార్గమధ్యలో అనుకోని విధంగా ఆయన తన మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకున్నారు.పోలీసులకు ఫిర్యాదు సాంకేతిక అన్వేషణ..తన ఫోన్ పోయిందని ఆందోళన చెందకుండా బాధితుడు కొందుటి రామకృష్ణ వెంటనే నవాబుపేట పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించి, అక్కడ ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును స్వీకరించిన నవాబుపేట పోలీసులు వెంటనే అప్రమత్త మయ్యారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన అత్యంత ప్రభావవంతమైన 'సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్' అప్లికేషన్‌ను ఉపయోగించి రంగంలోకి దిగారు. నవాబుపేట ఎస్ఐ వాకిటి నరేందర్ ఆధ్వర్యంలో పోలీ సులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సాంకేతిక నిఘా పెట్టి ఆరా తీశారు. ఈ దర్యాప్తులో ఆ మొబైల్ ఫోన్ హైదరాబాద్‌లోని హఫీజ్‌పేట్ ప్రాంతంలో ఉన్నట్లు గుర్తించారు. వెంటనే తగిన చర్యలు తీసుకుని ఆ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అన్ని ప్రక్రియలు పూర్తి చేసిన అనంతరం, సెప్టెంబర్ 16, 2026 తేదిన నవాబుపేట పోలీస్ స్టేషన్‌లో బాధితుడు కొందుటి రామకృష్ణకు ఆ మొబైల్ ఫోన్‌ను ఎస్ఐ వాకిటి నరేందర్ అధికారికంగా అందజేశారు.ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి ఈ సందర్భంగా నవాబుపేట ఎస్ఐ వాకిటి నరేందర్ ప్రజలకు ఒక ముఖ్యమైన విజ్ఞప్తి చేశారు. ఎవరైనా సరే తమ మొబైల్ ఫోన్‌లను పోగొట్టుకున్నా, లేదా ఎవరైనా దొంగిలించినా వెంటనే ఆందోళన చెందకుండా సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అలాగే, మొబైల్ ఫోన్ పోయిన వెంటనే పోర్టల్‌లో తమ ఫోన్ వివరాలను, ఐఎంఈఐ నంబర్‌ను నమోదు చేయాలని కోరారు. తద్వారా ఫోన్‌లను త్వరగా ట్రేస్ చేయడానికి, దుర్వినియోగం కాకుండా నిరోధించడానికి పోలీసులకు ఎంతో అవకాశం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

వికాసం కంటే విధ్వంసానికే కాంగ్రెస్ ప్రాధాన్యం మాజీ మంత్రి పువ్వాడ



ఖమ్మం : కాంగ్రెస్ ప్రభుత్వానికి విధ్వంసం, కూల్చివేతలు తప్ప మరో ఎజెండా కనిపించడం లేదని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విమర్శించారు. ఖమ్మం పట్టణం శ్రీనివాస్ నగర్ ప్రాంతంలో ఇళ్ల కూల్చివేతకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేస్తున్న బాధితులకు ఆయన మద్దతు తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల కోసం కొత్తగా నిర్మించిన ఇళ్ల కంటే, వివిధ కారణాలతో కూల్చివేసిన ఇళ్లే ఎక్కువగా ఉన్నాయని ఆరోపించారు. వికాసం చేతకాని ప్రభుత్వం విధ్వంసానికి పాల్పడు తోందని మండిపడ్డారు. పేదల ఇళ్లను కూల్చి వేసి వారి జీవనోపాధిపై ప్రభావం చూపడం సరి కాదని, పేద లపొట్ట కొట్టే చర్యలను ప్రభుత్వం నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

ఇళ్ల కూల్చివేత ఆలోచనను మంత్రి తుమ్మల నాగేశ్వర రావు విరమించుకోవాలని కోరారు. తాను మంత్రిగా ఉన్న సమయంలో ఖమ్మం నగరంలో అనేక మంది పేదలకు ఇళ్ల పట్టాలు అందించడంతో పాటు, పేదలకు గృహ వసతి కల్పించేందుకు చర్యలు చేపట్టామని గుర్తు చేశారు. పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వడం తమ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధికి నిదర్శనమైతే, ఇప్పుడు పేదల ఇళ్లు కూల్చివేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఘనతగా మారిందని విమర్శించారు.

ఎస్సీ ఎస్టీ సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరాలి

- పారిశుద్ధ్య కార్మికులకు తప్పనిసరిగా బీమా చేయించాలి..
- పెండింగ్ బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి.
- ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



వికారాబాద్, సెప్టెంబర్ 17 (తెలంగాణ డైలీ న్యూస్) : ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఎస్సీ, ఎస్టీ కుటుంబానికి పూర్తిగా చేరేలా అధికారులు బాధ్యతాయుతంగా కృషి చేయాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య స్పష్టం చేశారు. బుధవారం రోజున కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎస్సీ, ఎస్టీ భూ సమస్యలు, అట్రాసిటీ కేసులు, ఆర్వోఆర్ అమలు, బ్యాక్ లాగ్ పోస్టులు తదితర కీలక అంశాలపై ఆయన జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రో, కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, కే. లక్ష్మీ నారాయణలతో కలిసి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశా నికి ముందుగా కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆయనను పూల గుచ్చాలతో సాదరంగా స్వాగతించారు. సమావేశం ప్రారంభమైన తర్వాత ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమం, వారి ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారంపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, అధికారులంతా ఎస్సీ, ఎస్టీల సమస్యల పట్ల కేవలం విధి నిర్వహణగా కాకుండా మానవతా దృక్పథంతో పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని హితవు పలికారు. ప్రతి ఒక్కరి ఆత్మగౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని గుర్తు చేశారు.మున్సిపాలిటీలు గ్రామ పంచాయతీలలో అధిక సంఖ్యలో ఎస్సీలు పారిశుద్ధ్య కార్మికులుగా సేవలు అందిస్తున్నారని, వారి ప్రాధాన్యాన్ని గుర్తించి తప్పని సరిగా ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని సంబంధిత అధికారులను ఆయన ఈ సందర్భంగా ఆదేశించారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ ప్రక్రియను వేగవంతం చేయాలని, ముఖ్యంగా కారుణ్య నియామకాలను సత్వరమే చేపట్టాలని తెలిపారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల్లో ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ ఖాళీల వివరాలను పూర్తిస్థాయిలో సేకరించి, వాటిని వెంటనే పూడ్చేందుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఎస్సీ, ఎస్టీ జనాభా ప్రాతిపదికన వారి వాటాలకు అనుగుణంగానే నిధులను కేటాయించి ఖర్చు చేయాలని స్పష్టం చేశారు. విదేశీ విద్యను అభ్యసించాల నుకునే విద్యార్థులను ప్రోత్సహించే దిశగా అధికారులు మరింత చొరవ చూపాలని అన్నారు. పేద ప్రజల స్వప్నమైన ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు ప్రక్రియలో కూడా పూర్తిగా అర్హులైన వారిని మాత్రమే గుర్తించి అందరికీ న్యాయం జరిగేలా సహకరించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కింద కేటాయించిన నిధులను ఏమాత్రం వెనక్కిపోకుండా కచ్చితంగా పూర్తి స్థాయిలో ఖర్చు చేయాలని స్పష్టం చేశారు. ఒకవేళ నిధులను సకాలంలో ఖర్చు చేయడంలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే మాత్రం ప్రభుత్వపరంగా ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని ఆయన తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు.కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన వివిజి రామ్ జీ పథకం ద్వారా అంగన్వాడీ కేంద్రాలు, మహిళా భవనాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, పాఠశాల భవనాలతో పాటు పాఠశాలల ప్రహారీ గోడల నిర్మాణాలకు తక్షణమే చర్యలు తీసుకోవాలని డీఆర్డీవోను ఆయన ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం కింద నమోదైన కేసులను అత్యంత వేగంగా దర్యాప్తు చేసి బాధితులకు త్వరగా న్యాయం చేకూర్చాలని పోలీస్ అధికారులకు సూచించారు. ప్రతి కేసులోనూ తప్పనిసరిగా ఎఫ్ఐఆర్ నమోదు చేసి, బాధితులకు తక్షణమే ఆర్థిక సహాయం అందేలా చూడాలని, కేసుల విచారణలో ఎలాంటి జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు.జిల్లాలో పౌర హక్కుల దినాన్ని క్రమం తప్పకుండా నిర్వహించాలని చైర్మన్ తెలిపారు. పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా పోలీసు, రెవెన్యూ అధికారులతో పాటు డీవీఎంసీ సభ్యులు కూడా తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలోకి విజయవంతంగా తీసుకువెళ్లి, అర్హులైన ప్రతి ఒక్కరూ సంక్షేమ ఫలాలను పొందేలా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

అట్రాసిటీ బాధితులకు తక్షణమే నష్టపరిహారం మంజూరు చేయిస్తాం

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ మాట్లాడుతూ, జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ బాధితులకు తక్షణమే ఇవ్వాల్సిన నష్టపరిహారం, ఓవర్సీస్ స్కాలర్‌షిప్ మంజూరు, కులాంతర వివాహాల ప్రోత్సాహకాలకు సంబంధించిన పూర్తి వివరాలను వెంటనే అందిస్తామని తెలిపారు.

ప్రభుత్వ నివేదికల ఆధారంగానే ఎప్పటికప్పుడు నష్టపరిహారా లను పంపిణీ చేస్తున్నామని వివరించారు. పౌర హక్కుల దినోత్సవాలను క్రమం తప్పకుండా నిర్వహించి, ప్రజల్లో చట్టాలపై అవగాహన కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశం ముగిసిన తర్వాత చైర్మన్ బక్కి వెంకటయ్యతో పాటు కమిషన్ సభ్యులను జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఇతర జిల్లా అధికారులు శాలువాలతో ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాజేష్ మీనా, అదనపు కలెక్టర్ వెంకటాచారి, డీఆర్వో స్వర్ణలత, జెడ్పీ సీఈవో సుధీర్, డీఆర్డీవో శ్రీనివాస్, ఆర్డీవోలు వాసుచంద్ర, అనిత, డీవీఎంసీ సభ్యులు పెండ్యాల అనంతయ్య, గోవింద్ నాయక్, దస్తప్ప, కిరణ్ రోనాల్డ్, మయూర్ తదితర వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

డిటాక్స్ డ్రింక్స్ నిజంగానే శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపుతాయా నిపుణులు ఏం చెబుతున్నారు



ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడం, శరీరంలోని విషపదార్థాలను తొలగించడం, బరువు తగ్గడం వంటి ప్రయోజనాలు కలుగుతాయనే ప్రచారంతో హెర్బల్ డిటాక్స్ డ్రింక్స్, డిటాక్స్ టీలు, గ్రీన్ జ్యూస్‌లు ఇటీవలి కాలంలో బాగా ప్రాచుర్యం పొందాయి. అయితే వీటిని తరచూ తీసుకోవడం వల్ల శరీరానికి మేలు కంటే కొన్ని సందర్భాల్లో హాని కలిగే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మన శరీరంలోనే కాలేయం, మూత్రపిండాలు సహజమైన డిటాక్స్ వ్యవస్థగా పని చేస్తాయి. కాలేయం రసాయనాలు, మందులు, వ్యర్థ పదార్థాలను విచ్ఛిన్నం చేస్తుండగా, మూత్రపిండాలు ప్రతిరోజూ పెద్ద మొత్తంలో రక్తాన్ని వడపోసి వ్యర్థాలను తొలగించడంతోపాటు శరీరంలోని ద్రవాల సమతుల్యతను నియంత్రిస్తాయి. అందువల్ల ప్రత్యేకంగా డిటాక్స్ డ్రింక్స్ తీసుకోవాల్సిన అవసరం లేదని నిపుణులు చెబుతున్నారు.

కొంత కాలం వరకు మాత్రమే ప్రభావం..

కొన్ని హెర్బల్ డిటాక్స్ పానీయాల్లో డాండెలియన్, జునిపర్, హార్స్‌టెయిల్ వంటి సహజ మూత్రవిసర్జక పదార్థాలు ఉంటాయి. ఇవి శరీరం నుంచి నీటిని వేగంగా బయటకు పంపుతాయి. దీంతో కొంతకాలం బరువు తగ్గినట్లు కనిపించినా అది కొవ్వు తగ్గడం కాదని శరీరంలోని నీరు తగ్గడం మాత్రమే అవుతుందని నిపుణులు చెబుతున్నారు. అధికంగా నీరు కోల్పోవడం వల్ల డీహైడ్రేషన్ ఏర్పడి రక్త పరిమాణం తగ్గుతుంది. ఇది మూత్రపిండాల పనితీరుపై ఒత్తిడిని పెంచుతుంది. అలాగే కొన్ని గ్రీన్ జ్యూస్‌లు, సాంద్రీకృత మొక్కల సారాల్లో ఆక్సలేట్లు అధికంగా ఉంటాయి. ఇవి కాల్షియంతో కలిసి మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడే ప్రమాదాన్ని పెంచడం తోపాటు కొన్ని సందర్భాల్లో మూత్రపిండాలపై తీవ్రమైన ప్రభావాన్ని చూపే అవకాశం ఉంది. ఖనిజాలు తగ్గే అవకాశం..

డిటాక్స్ టీలలో ఉండే సెన్నా, కాస్కారా వంటి సహజ విరేచన పదార్థాలను ఎక్కువకాలం తీసుకోవడం వల్ల విరేచనాలు, జీర్ణ సమస్యలు ఏర్పడి శరీరంలోని పొటాషియం, సోడియం వంటి ముఖ్యమైన ఖనిజాలు తగ్గిపోతాయి. ఎలక్ట్రోలైట్ల సమతుల్యత మూత్రపిండాల సాధారణ పనితీరుకు ఎంతో అవసరం. మరోవైపు, సరైన నియంత్రణ లేని కొన్ని హెర్బల్ ఉత్పత్తుల్లో వాటి పదార్థాల పూర్తి వివరాలు స్పష్టంగా ఉండవు. లికోరైస్ రూట్ వంటి కొన్ని మూలికలు రక్తపోటును పెంచి మూత్ర పిండాల పనితీరుపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఇప్పటికే మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు, ప్రతిరోజూ మందులు వాడేవారు, వృద్ధులు ఇటువంటి ఉత్పత్తులతో మరింత జాగ్రత్తగా ఉండాలి.

డిటాక్స్ డ్రింక్స్ అవసరమా..

మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రత్యేకమైన డిటాక్స్ పానీయాలపై ఆధారపడాల్సిన అవసరం లేదు. రోజంతా తగినంత నీరు తాగడం, ఉప్పు తీసుకునే పరిమాణాన్ని నియంత్రించడం, సమతుల్యమైన పోషకాహారం తీసుకోవడం వంటి సాధారణ అలవాట్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. ఇబుప్రోఫెన్ వంటి నొప్పి నివారణ మందులను వైద్యుల సూచన లేకుండా తరచూ ఉపయోగించకుండా జాగ్రత్తపడాలి. అధిక శక్తి కలిగిన హెర్బల్ సప్లిమెంట్లు లేదా డిటాక్స్ ఉత్పత్తులను ఉపయోగించే ముందు వైద్యులను సంప్రదించడం మంచిది.

శరీరం లోని సహజమైన డిటాక్స్ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడమే మూత్రపిండాల సంరక్షణకు ముఖ్యమైన మార్గమని వారు సూచిస్తున్నారు.

మా ప్రాణాలు పోయినా.. పట్టా భూములు ఇచ్చేది లేదు

- ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో భూముల దోపిడీ..
- ఓట్లేసి గెలిపిస్తే మా భూములు లాక్కుంటారా..
- మా పొట్ట కొట్టి పార్కులు పెడతామంటే ఊరుకునేది లేదు..
- బట్ల చందారం గ్రామ రైతుల హెచ్చరిక



దోమ, సెప్టెంబర్ 17 (తెలంగాణ డైలీ న్యూస్) : ఇండస్ట్రియల్ పార్కుల ఏర్పాటు ప్రక్రియ స్థానిక రైతన్నల్లో తీవ్ర అసంతృప్తికి, ఆగ్రహానికి కారణమ వుతోంది. తమ జీవనాధారమైన పట్టా భూములను లాక్కునే ప్రయత్నం చేస్తే ప్రాణాలైనా ఇస్తాం తప్ప భూములు ఇచ్చేది లేదంటూ దోమ మండలం బట్ల చందారం గ్రామానికి చెందిన రైతులు తేల్చిచెప్పారు. అసెంబ్లీ సాక్షిగా ఒక ప్రాంత రైతులకు అనుకూలంగా మాట్లాడి, మరో ప్రాంతంలో మాత్రం భిన్నమైన పరిస్థితులు సృష్టిస్తున్నారని ఆరోపిస్తూ ఎమ్మెల్యే వైఖరిపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ?బుధవారం అసెంబ్లీ సమావేశాల్లో పరిగి మండలం కడ్లాపూర్ గ్రామానికి చెందిన రైతుల పట్టా భూములను ఇండస్ట్రియల్ పార్క్ కోసం తీసుకోబోమని ఎమ్మెల్యే ప్రకటించడం పట్ల ఒకవైపు హర్షం వ్యక్తమవు తుండగా, అదే సమయంలో దోమ మండలంలోని ఇతర గ్రామాల్లో మాత్రం ఇండస్ట్రియల్ పార్కు పేరుతో భూసేకరణ జరుపుతుండటంపై రైతులు భగ్గుమన్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో బుధవారం రాత్రి బట్ల చందారం గ్రామంలో రైతులు అత్యవసరంగా సమావేశమయ్యారు. గ్రామస్థులంతా కలిసికట్టుగా ఒక ప్రత్యేక తీర్మానం చేశారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న రైతులు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ప్రజలందరూ నమ్మి ఓట్లు వేసి గెలిపిస్తేనే మీరు ఎమ్మెల్యే అయ్యారని గుర్తుచేశారు. ప్రజల మద్దతుతో పదవిలోకి వచ్చిన వారు ప్రజా సమస్యలను పరిష్కరించాల్సింది పోయి, రైతుల కడుపు కొట్టేలా వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. ఒక గ్రామానికి ఒక న్యాయం, మరో గ్రామానికి మరో న్యాయం ఎందుకని నిలదీశారు. కడ్లాపూర్ రైతుల భూములను తీసుకోనప్పుడు, బట్ల చందారం దోమ మండలంలోని ఇతర ప్రాంతాల రైతులకు ఆ మినహాయింపు ఎందుకు వర్తింపజేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.దోమ మండలంలో ఇండస్ట్రియల్ పార్కు పేరుతో ప్రభుత్వం, అధికారులు ఎక్కడైనా భూములు తీసుకోవాలని కుట్ర పన్నుతున్నారో ఆ ప్రయత్నాలను వెంటనే విరమించుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి నిజంగా అభివృద్ధి చేయాలనే ఆలోచన ఉంటే, ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఖాళీ భూములను, బంజరు భూములను మాత్రమే ఇండస్ట్రియల్ పార్కుల కోసం ఉపయోగించుకోవాలని సూచించారు. అంతేకెల్లీ తరతరాలుగా నమ్ముకుని సాగు చేసుకుంటున్న పట్టా భూముల జోలికి వస్తే మాత్రం పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

రైతులు తమ అభిప్రాయాలను గట్టిగా వ్యక్తపరుస్తూ, ఎమ్మెల్యే తీరుపై తీవ్ర నిరసనను నమోదు చేశారు. “మేము కష్టపడి సంపాదించుకున్న పట్టా భూములు మా ప్రాణాలతో సమానం. మా పొట్ట కొట్టి పరిశ్రమలు తెస్తామంటే ఊరుకునే ప్రసక్తే లేదు” అని రైతులు స్పష్టం చేశారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి, దోమ మండలంలో ఇండస్ట్రియల్ పార్కు పేరుతో రైతుల పట్టా భూములు సేకరించబోమని స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న రైతులందరినీ ఏకం చేసి పెద్దఎత్తున ఉద్యమిస్తామని, ప్రజా ఉద్యమాల ద్వారా ప్రభుత్వాన్ని నిలదీస్తామని తీవ్రంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో గ్రామానికి చెందిన వందలాది మంది రైతులు, మహిళలు పాల్గొని తమ నిరసన తెలిపారు.

హరీశ్ రావుకు ఫాం హౌస్ ఉందంటడు

స్పష్టంగా పబ్లిక్ డొమైన్‌లో పెట్టాం హరీశ్ రావు



సీఎం రేవంత్ రంగనాయక సాగర్ దగ్గర హరీశ్ రావుకు ఫాం హౌస్ ఉందంటడు. ఓ బ్రహ్మాండమైన ఫాం హౌస్ కట్టుకున్నడని అన్నడు. కనీసం అక్కడ ఉచ్చ పోసేందుకు రూం కూడా లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు అన్నారు. సీఎం రేవంత్ తనపై తన కుటుంబంపై చేసిన ఆరోపణలకు ఆధారాలతో సహా హరీశ్ రావు సమాధానం ఇచ్చారు.తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అది వ్యవసాయ భూమి. ఇది నా 2018 ఎలక్షన్ అఫిడవిట్, 2023 అఫిడవిట్. వీటిలో స్పష్టంగా నా వ్యవసాయ భూమి వివరాలు పబ్లిక్ డొమైన్‌లో ఉన్నయి. ఈ రోజు ఒక గుంట భూమి కూడా ఎక్కువ లేదు.. తక్కువ లేదు. ప్రజలకు స్పష్టంగా పబ్లిక్ డొమైన్‌లో పెట్టింది. 2018, 2023 నా ఇన్‌కం ట్యాక్స్ రిటర్న్స్ ప్రతీ సంవత్సరం నేను ఏం కొన్నా అనేది ఇన్‌కం టాక్స్ రిటర్న్స్‌లో కూడా స్పష్టంగా ఫైల్ చేశానన్నారు.స్థానిక వార్తలుఈ భూమి మీద రెండేళ్ల నుంచి విజిలెన్స్, ఇంటెలిజెన్స్‌ను పెట్టి మా జిల్లా కలెక్టర్‌ను ఇప్పటికీ హైదరాబాద్‌కు 50 సార్లు పిలిచి ఉంటరు. కలెక్టర్లను, ఆర్డీవోలను, సర్వేయర్లను 50 సార్లు పిలిచి ఉంటరు హైదరాబాద్‌కు. విజిలెన్స్ ఎంక్వైరీలు, సీఐడీ ఎంక్వైరీలు పోలీసులు తిరుగుతనే ఉంటరు. నేను మా జిల్లా కలెక్టర్‌కు, ఆర్డీవోకు, ఎమ్మార్వోకు ఒక చాలన్ కట్టి నా భూమి కొలిచి హద్దు బండ్‌లు పెట్టండని ఏడీ సర్వేకు చలాన్ కట్టిన. గవర్నమెంట్ కొలిచి నేను కొనుక్కున్న దాని కంటే నాకు ఒక గుంట తక్కువంది అని ఏడీ సర్వే ల్యాండ్ రికార్డ్ సర్వే చేసి సంతకం పెట్టి నాకు ఇచ్చిన డాక్యుమెంట్ ఇదన్నారు.ఇక ఆ రోడ్డు వేసింది నా కోసం కాదు. నాకంత అవసరం కూడా లేదు. అక్కడ చండ్లాపూర్ గ్రామానికి సిరిసిల్ల రోడ్డుకొచ్చే నక్క రోడ్డు ఆ రోజు ఆ రిజర్వాయర్‌లో మునిగిపోయింది. మునిగిపోతే జిల్లా పరిషత్ తీర్మానం చేసి జెడ్పీ చైర్మన్, అప్పటి సర్పంచ్ లెటర్ వారందరి కోరిక మేరకు మాకు సిరిసిల్లకు రోడ్డు లేకుండా అయితుంది. మా పాత రోడ్డు అందులో మునిగిపోయిందని చెప్తే..

అది ఈయన మున్సిపల్ డిపార్ట్‌మెంట్ వేసిందని కూడా తప్పు చెప్పిండు. ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ వాళ్లే.. వాళ్ల చెరువులో రిజర్వాయర్ పోయింది కనుక ఆ రోడ్డు వేసింది ఇవ్వడం జరిగింది తప్ప అందులో ఎవరి కోసమో చేసింది లేదన్నారు.

విద్యార్థుల సమస్యలపై ఎంఈవోను నిలదీసిన సర్పంచులు

మాగనూరు : మండలంలోని ప్రజా సమస్యలను చర్చించి పరిష్కార మార్గాలు చూపాల్సిన మాగనూరు మండల సర్వసభ్య సమావేశం నామమాత్రంగా సాగిందని ప్రజాప్రతినిధులు అసంతృప్తి వ్యక్తం చేశారు. మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సమావేశానికి కీలక శాఖల అధికారులు గైర్హాజరు కావడంతో ప్రజా సమస్యల పై సమగ్రంగా చర్చించే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారుమండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మరుగుదొడ్లు, మూత్రశాలలు లేకపోవడం, ఉన్న సౌకర్యాలు కూడా సక్రమంగా లేకపోవడంపై ఎంఈవో ను నిలదీశారు. విద్యార్థులు అధికంగా ఉన్న పాఠశాలల్లో అవసర మైన అదనపు బోధనా సిబ్బంది, విద్యా వాలంటీర్లను ఏర్పాటు చేయాలని ఎన్నిసార్లు కోరినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు.విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్న తరగతుల్లో బోధనా సిబ్బంది కొరత పేర్కొన్నారు.

గురువారం,
సెప్టెంబర్ 17, 2026
తెలంగాణ డైలీ న్యూస్ ప్రజల గుండె చప్పుడు
4

మిడ్జిల్ మండలంలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్

- బీఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు..
- పార్టీ కండువక అప్పి పార్టీలోకి ఆహ్వానించడం

మాజీ మంత్రి



మిడ్జిల్, సెప్టెంబర్ 13 (తెలంగాణ డైలి న్యూస్) : రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్న వేళ, మిడ్జిల్ మండలంలో కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. అధికార పార్టీ వైఫల్యాలపై ప్రజల్లో వ్యతిరేక పెరుగుతుండటంతో పాటు, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పాలనలోని సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలువురు నాయకులు గులాబీ కండువా కప్పుకున్నారు. ?మిడ్జిల్ మండల పరిధిలోని బైరంపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ విధానాలతో విసిగి పోయిన నాయకులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. బైరంపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ కాంగ్రెస్ నాయకులు బండారు పెద్ద ఎల్లయ్య, లకుమల నరేష్, కోర్నె శ్రీశైలం, గొడుగు వెంకటేష్, పోలె శివ తదితరులు తమ అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సి. లక్ష్మారెడ్డి స్వయంగా వీరందరికీ గులాబీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తామని, అందరం కలిసికట్టుగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిందని, ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను నమ్మించి, అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ?రాష్ట్రంలో సంక్షేమ పథకాలు నిలిచిపోయాయని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.?కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి, అందించిన సంక్షేమ పథకాలను ప్రజలు ఇప్పటికీ గుర్తుచేసుకుంటున్నారని తెలిపారు.కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్యం అపహాస్యమవుతోందని, ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. ఇలాంటి ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టడానికి అందరూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

?బైరంపల్లి గ్రామం నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి వలసలు ప్రారంభ మవ్వడం శుభపరిణామమని, రాబోయే రోజు ల్లో మిడ్జిల్ మండలంలో పార్టీ మరింత బలప డుతుందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపా డుకుంటామని, వారి సంక్షేమానికి ఎప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ?ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోపాల్ ముదిరాజ్, మాజీ మార్కెట్ డైరెక్టర్ కాడయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకటయ్య ముదిరాజ్, వెంకటయ్య గౌడ్, యాదయ్య గౌడ్, మల్లేష్, కృష్ణ ప్రసాద్, నారాయణ, భాగం రాములు, పరశురాములు, స్థానిక బీఆర్ఎస్ కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థినికి ఎంబీబీఎస్ సీటు

'మా అమ్మ నాన్న ఫౌండేషన్' ఆధ్వర్యంలో నవ్యశ్రీకి ఘన సన్మానం



ముధోల్(లోకేశ్వరం), సెప్టెంబర్ 16 : ప్రభుత్వ పాఠశాలలో చదివి, పట్టుదలతో శ్రమించి ఎంబీబీఎస్ సీటు సాధించిన అర్ష నవ్యశ్రీ ని 'మా అమ్మ నాన్న ఫౌండేషన్' ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.లోకేశ్వరం మండలం బాగాపూర్ గ్రామానికి చెందిన అర్ష ఇందిర – సాయన్న దంపతుల కుమార్తె అయిన నవ్యశ్రీ ప్రభుత్వ బడిలో చదువుకుని వైద్య సీటు సాధించడం పట్ల హర్షం వ్యక్తమవుతోంది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు ఆమెను శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ యం. ఆంజనేయులు, లవిజయ డైరీ ఫీల్డ్ సూపర్‌వైజర్ దండే రమేష్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత విద్యార్థిని ఎంతో కష్టపడి మెడిసిన్ సీటు సాధించడం గర్వకారణమన్నారు. ఎంబీబీఎస్ పూర్తయిన తర్వాత పేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించి ఆదర్శంగా నిలవాలని, కన్నతల్లిదండ్రులను దైవంగా చూసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఇంద్రకరణ్ రెడ్డి, శేఖర్ రెడ్డి, భోజన్న తదితరులు పాల్గొన్నారు.

హమారా ప్రసాద్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి: నిర్మల్ జిల్లా అంబేడ్కర్ యువజన సంఘం డిమాండ్

ముధోల్ (నిర్మల్ టౌన్), సెప్టెంబర్ 16





భారత రత్న,బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌పై సామాజిక మాధ్యమాల వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, ఆయనను కించపరిచేలా పోస్టులు పెట్టిన హమారా ప్రసాద్‌పై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని నిర్మల్ జిల్లా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. జిల్లాలోని అన్ని మండలాల నాయకులు, సభ్యులతో కలిసి నిర్మల్‌లో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ మాట్లాడుతూ.. సమాజంలో గౌరవప్రదమైన స్థానంలో ఉన్న మహానీయుడిపై హమారా ప్రసాద్ నిరంతరం సోషల్ మీడియా ద్వారా దుష్ప్రచారం సాగిస్తున్నారని మండిపడ్డారు. ఈ నెల 18న విడుదల కాబోతున్న 'కల్పిత నాయకుడు' అనే పుస్తకాన్ని ప్రభుత్వం వెంటనే అడ్డుకోవాలని, దానిపై నిషేధం విధించాలని ఆయన కోరారు.అనంతరం నిరసనకారులు హమారా ప్రసాద్ దిష్టిబొమ్మను దహనం చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో సంఘం నాయకులు కుంటోళ్ల వెంకటస్వామి, కొంతం మురళీధర్, ఎలమల రాజేశ్వర్, ఎలమల ప్రభాకర్, ఆకుల రమేష్, భోజన్న, సందీప్, మసీదు రమేష్, కప్పకంటి సురేష్, నరేందర్, నేపురి సిద్ధార్థ, రావుల వినేందర్, పురుషోత్తం, రాజలింగం, గుండా సతీష్, భూమేష్, బత్తుల రాజు, సంపత్, దినేష్, వినోద్, గంగాధర్,డప్పు కళాకారుడు దరువు భోజన్న,జిల్లా,మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

బాసర రేణుకాపూర్ ఆలయ పునర్నిర్మాణానికి దంపతుల భారీ విరాళం

ముధోల్(బాసర),సెప్టెంబర్ 16



ఆధ్యాత్మికతతో పాటు సామాజిక సేవా నిరతిని చాటుకుంటూ నిజామాబాద్‌కు చెందిన చెరుకుల శ్రావణి,నవీన్‌గౌడ్ దంపతులు బాసర రేణుకాపూర్ ఆలయ పునర్నిర్మాణానికి ఉదారంగా భారీ విరాళాన్ని ప్రకటించారు. ఆలయ అభివృద్ధి పనుల నిమిత్తం వారు రూ. 60 వేల నగదు విరాళాన్ని బుధవారం ఆలయ కమిటీ అధ్యక్షుడు సుకేష్ రావుకు స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ...ఆలయ నిర్మాణ పనులు విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు.రానున్న రోజుల్లో భవన నిర్మాణంలో కీలకమైన స్లాబ్ వేసే సమయానికి మరో రూ. 40 వేల ఆర్థిక సహాయాన్ని కూడా అందిస్తామని వారు కమిటీకి హామీ ఇచ్చారు. ఆలయ పునర్నిర్మాణానికి ముందడుగు వేసి ఆర్థిక చేయూతనిచ్చిన శ్రావణి, నవీన్‌గౌడ్ దంపతుల నిబద్ధతను మరియు దాతృత్వాన్ని ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం దాత దంపతులను కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించి, కృతజ్ఞతలు తెలియజేశారు.

మహిళ ఆరోగ్య క్లినిక్ సేవలు అభినందనీయం : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి





మంచిర్యాల, సెప్టెంబర్ 16 : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ కుందారంప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మికంగా సందర్శించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవలు, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, క్షయ వ్యాధి నియంత్రణలో భాగంగా తీసుకుంటున్న చర్యలు మాతా శిశు సంరక్షణ పై పలు సూచనలు చేశారు. 100% గర్భవతుల నమోదు,100% టీకాలు అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీకా నిలువలను,వ్యాక్సిన్ నిలువలను పరిశీలించారు. అన్ని రకాల వ్యాక్సిన్లను అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. వాతావరణంలో మార్పులు వలన జ్వరాలు,ఇతర వ్యాధులు ప్రబలి అవకాశముంది కావున, ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.గ్రామపం చాయతీ సర్పంచులు, మండల అధికారులతో సమన్వయం చేసుకుంటూ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ప్రభావిత గ్రామాలలో వైద్య శిబిరములను ఏర్పాటు చేయాలి అని ఆదేశించారు.రెసిడెన్షియల్ పాఠశాలలో,ఆశ్రమ పాఠశాలలు సందర్శించి పిల్లలకు పరీక్షలు చేయాలని ఆదేశించారు. ఈ వారంలో పోషణ అభియాన్ కార్యక్రమము, ప్రపంచ రోగి భద్రత దినోత్సవాల సందర్భంగా రోగులు, వైద్య సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, వైద్య సిబ్బంది ద్వారా అందిస్తున్న సేవల పైన సంతృప్తి వ్యక్తం చేశారు. రోజువారీగా ఈ ఔషధి కార్యక్రమం, టెలి మానస్ కార్యక్రమాలు, మానసిక ఆరోగ్యం పైన అవగాహన కలిగించాలి అన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న మహిళ ఆరోగ్య క్లినిక్లను పరిశీలించారు.అన్ని రకాల అత్యవసర మందులు పాము కాటు, కుక్క కాటు సంబంధించినవి అందుబాటులో ఉంచుకోవాలి అన్నారు.స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులతో సమన్వయం చేసుకుంటూ వైద్య సేవలను ముందుకు తీసుకెళ్లాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, హెచ్ఈఓ రాంబాబు, వైద్యులు డాక్టర్ రవి,భారతి, జయమ్మ, నాగమణి, మక్బుల్ సాదిక్, రవి, రఫీక్ పాల్గొన్నారు.

గోడ్సరా సబ్ సెంటర్‌లో సూపర్‌వైజర్ సుగుణ తనిఖీ



ముధోల్(కుబీర్),సెప్టెంబర్ 16 మండలం పరిధిలోని గోడ్సరా ఉప ఆరోగ్య కేంద్రాన్ని (సబ్ సెంటర్) సూపర్‌వైజర్ సుగుణ బుధవారం రోజున సందర్శించి, తనిఖీలు చేపట్టారు. కేంద్రంలో రికార్డులను పరిశీలించడంతో పాటు రోగులకు అందుతున్న వైద్య సేవల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతాల్లోని రోగుల ఆరోగ్య పరిస్థితులపై వైద్య సిబ్బంది నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. వివిధ రకాల వ్యాధుల పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ముఖ్యంగా గర్భిణులు, బాలింతల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని,వారికి పౌష్టికాహార ప్రాధాన్యతను వివరించాలని పేర్కొన్నారు. ప్రజల్లో వ్యాధులను తొలిదశలోనే గుర్తించి, వారికి అవసరమైన అత్యవసర వైద్య సేవలు సకాలంలో అందేలా తగిన చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.

బాసర రైతాంగానికి ఊరట

మూడు మోటార్లతో నిరంతర సాగునీరు.. చైర్మన్ పోగుల రాజేశ్వర్



ముధోల్ (బాసర), సెప్టెంబరు 16

బాసర ప్రాంత రైతాంగానికి సాగునీటి ఇబ్బందులు తొలగించేందుకు ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. గౌరవ శాసనసభ్యులు రామారావు పటేల్ ఆదేశాల మేరకు బాసర లిఫ్ట్ ఇరిగేషన్‌లో సుమారు రూ. 12 లక్షల 60 వేల విలువైన నూతన ప్యానెల్ బోర్డును బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఇరిగేషన్ గౌరవ అధ్యక్షులు అజ్జర్, చైర్మన్ పోగుల రాజేశ్వర్ మరియు కమిటీ సభ్యులు కలిసి ఈ నూతన బోర్డుకు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ.. నూతన ప్యానెల్ బోర్డు అందుబాటులోకి రావడంతో ఇకనుండి మూడు మోటార్ పంపుల ద్వారా నిరంతర ప్రక్రియగా బాసర రైతాంగానికి సాగునీరు అందుతుందని స్పష్టం చేశారు.దీంతో నియోజకవర్గ పరిధిలోని సాగునీటి కష్టాలు తీరనున్నాయని, రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గోసుల రాజు, ఆనంద్ బండారి, మరియు బీజేపీ నాయకులు బిద్దూర్ రమేష్, సీహెచ్ సాయినాథ్ తో పాటు స్థానిక రైతులు, ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జనరల్ న్యూస్

సిక్సర్లు, ఫోర్ల వర్షం.. ఛీ కొట్టిన వాళ్లకు బ్యాట్ తోనే సమాధానం చెప్పిన సంజూ



అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో భారత జట్టు ఓపెనింగ్ జోడీ మరోసారి తమ సత్తా చాటింది. అఫ్ఘానిస్తాన్‌తో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శామ్సన్ తన అద్భుతమైన బ్యాటింగ్‌తో అందరినీ ఆశ్చర్యపరిచాడు. తొలి మ్యాచ్‌లో విఫలమైనప్పటికీ ఈ మ్యాచ్‌లో మాత్రం క్రీజులో కుదురుకుని ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడ్డాడు. కేవలం 22 బంతుల్లోనే హాఫ్ సెంచరీ బాది జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు.ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో సంజూ శామ్సన్ ఆరంభం నుంచే దూకుడుగా ఆడాడు. అభిషేక్ శర్మతో కలిసి ఇన్నింగ్స్ ప్రారంభించిన సంజూ, అఫ్ఘాన్ బౌలర్లకు ఎలాంటి అవకాశం ఇవ్వలేదు. కేవలం 20 బంతుల్లోనే తన హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న ఆయన మొత్తంగా 22 బంతుల్లో 4 సిక్సర్లు, 7 ఫోర్లతో 57 పరుగులు సాధించి వెనుదిరిగారు. ఈ ఇన్నింగ్స్‌లో ఆయన స్ట్రైక్ రేట్ ఏకంగా 259.09గా ఉండటం విశేషం.యువ ఓపెనర్ అభిషేక్ శర్మతో కలిసి సంజూ శామ్సన్ మొదటి వికెట్‌కు కేవలం కొన్ని ఓవర్లలోనే 88 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. వీరిద్దరి ధాటికి భారత్ పవర్‌ప్లేలోనే ఏకంగా 82 పరుగులు జోడించింది. మైదానంలో నలుమూలలకూ బంతులను తరలిస్తూ వీరిద్దరూ చేసిన బ్యాటింగ్ విన్యాసాలు ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి. తొలి మ్యాచ్‌లో అభిషేక్ శర్మ తుఫాన్ ఇన్నింగ్స్ ఆడగా, రెండో మ్యాచ్‌లో సంజూ శామ్సన్ ఆ బాధ్యతను విజయవంతంగా నిర్వర్తించారు. ఈ అద్భుతమైన ఇన్నింగ్స్ ద్వారా సంజూ శామ్సన్ అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో భారత్ తరపున ఓపెనర్‌గా సరికొత్త మైలురాయిని అందుకున్నాడు. టీ20ల్లో ఓపెనర్‌గా 1000 పరుగుల మార్కును దాటిన ఐదో భారతీయ బ్యాటర్‌గా రికార్డు

మహిళలకు శుభవార్త.. దిగి వస్తున్న బంగారం, వెండి ధరలు.. తులం ధర ఎంతంటే..!



ప్రస్తుతం బంగారం, వెండి ధరలు దిగి వస్తున్నాయి. ఇటీవల భారీగా పెరుగుతూ వచ్చిన బంగారం ధరలు.. ప్రస్తుతం దిగి వస్తున్నాయి. పెరుగుతున్న ముడి చమురు ధరలు, ద్రవ్యోల్బణ ఆందోళనలు బంగారం ధరలపై ఒత్తిడిని పెంచుతున్నాయి. బంగారం, వెండి ధరలు హెచ్చుతగ్గులకు లోనవుతూనే ఉన్నాయి. ఈరోజు సెప్టెంబర్ 16న ఈ రెండు లోహాల ధరలు తగ్గాయి.మంగళవారం వీజశ ఎక్స్ఛేంజ్‌లో బంగారం, వెండి ధరలు తగ్గాయి. అక్టోబర్ 5, 2026 గడువు తేదీ గల గోల్డ్ ఫ్యూచర్స్, రూ.494 (0.33%) తగ్గి, 10 గ్రాములకు రూ.1,50,736 వద్ద ట్రేడ్ అయ్యాయి. ట్రేడింగ్ సమయంలో, బంగారం కనిష్టంగా రూ.1,50,650 మరియు గరిష్టంగా రూ.1,51,553 ను తాకింది.ఇదిలా ఉండగా, డిసెంబర్ 4, 2026 గడువు తేదీ గల సిల్వర్ ఫ్యూచర్స్, కిలోకు రూ. 2,31,202 వద్ద 0.64% లేదా రూ. 1,488 మేర తగ్గి ట్రేడవుతున్నాయి. బులియన్ మార్కెట్‌లో స్పష్టమైన అమ్మకాల ఒత్తిడి, సిల్వర్ ఇంట్రాడే శ్రేణి రూ. 2,30,816 , రూ. 2,32,546 మధ్య కొనసాగింది.తెలుగు రాష్ట్రాల్లో బంగారం ధరలు:ఈరోజు హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముకు రూ.153,160 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,40,390, 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.1,14,870 వద్ద కొనసాగుతోంది.

విజయవాడలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముకు రూ.153,160 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,40,390, 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.1,14,870 వద్ద కొనసాగుతోంది.ఇతర రాష్ట్రాల్లో..
ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముకు రూ.153,310 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,40,540, 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.1,15,020 వద్ద కొనసాగుతోంది.
ముంబైలో24 క్యారెట్ల బంగారం 10 గ్రాముకు రూ.153,160 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,40,390, 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.1,14,870 వద్ద కొనసాగుతోంది.

బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముకు రూ.153,160 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,40,390, 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.1,14,870 వద్ద కొనసాగుతోంది.కోల్‌కతాలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముకు రూ.153,160 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,40,390, 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.1,14,870 వద్ద కొనసాగుతోంది.చెన్నైలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముకు రూ.153,160 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,40,390, 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.1,18,090 వద్ద కొనసాగుతోంది.

టెస్టుల్లో ఊహించని రికార్డు నెలకొల్పిన టీమిండియా స్టార్..!



ప్రస్తుత రోజుల్లో భారత క్రికెట్ జట్టు అన్ని ఫార్మాట్లలోనూ దూకుడైన ఆటతీరును ప్రదర్శిస్తోంది. యశస్వి జైస్వాల్), రిషభ్ పంతత్ట్ర టెస్టు సారథి శుభ్‌మన్ గిల్ వంటి యువ ఆటగాళ్ల రాకతో గతంతో పోలిస్తే టెస్టుల్లోనూ రన్‌రేట్ గణనీయంగా పెరిగింది. అయితే పరిస్థితులు క్లిష్టంగా మారినప్పుడు బౌలర్ల దాడిని ఎదుర్కొంటూ క్రీజులో పాతుకుపోవడం టెస్టు ఫార్మాట్‌లో అత్యంత ప్రధానమైన విద్య. చాలామంది అభిమానులు రాహుల్ ద్రవిడ్ గురించి ఆలోచిస్తుంటారు. ఆస్ట్రేలియాపై 18 పరుగుల వద్ద ఉన్న సమయంలో ద్రవిడ్ వరుసగా 40 డాట్ బాల్స్ ఆడారు. కానీ తన వ్యక్తిగత పరుగుల ఖాతా తెరవడానికి 50కి పైగా బంతులు ఆడిన ఘనత మాత్రం ద్రవిడ్ స్థానంలో మూడో నంబర్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన చేతేశ్వర్ పుజారా పేరిట నమోదైంది.ఎక్కువమంది చదివినది: మేమైతే గెలిచాం.. అతనిపై ఇక నమ్మకం లేదు.. నెక్స్ట్ మ్యాచ్ నుంచి తీసేసుడే: శ్రేయాస్ అయ్యర్ఈ ఆసక్తికరమైన ఘట్టం 2018 టి దక్షిణాఫ్రికా పర్యటనలో చోటుచేసుకుంది. మూడు టెస్టుల సిరీస్‌లో భాగంగా జోహన్నెస్‌బర్గ్‌లోని వాండరర్స్ స్టేడియం (ఔహఅవతీవతీం క్ఘుఅఐబఎ) లో జరిగిన మూడో మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. పిచ్ పరిస్థితులు అత్యంత కఠినంగా ఉండటంతో ఇద్దరు ఓపెనర్లు స్వల్ప స్కోరుకే వెనుదిరిగారు. నాలుగో ఓవర్ సమయానికే క్రీజులోకి అడుగుపెట్టిన పుజారా, దక్షిణాఫ్రికా పేసర్ల భీకర బౌలింగ్‌ను సమర్థవంతంగా అడ్డుకున్నారు. మొదటి 53 బంతుల్లో ఒక్క పరుగు కూడా చేయని ఆయన, చివరికి 54వ బంతికి తన మొదటి పరుగు సాధించి ఖాతా తెరిచారు.పాన్ కెప్టెన్ సంచలన వ్యాఖ్యలు..!కేవలం క్రీజులో నిలదొక్కుకోవడమే కాకుండా, ఆ తర్వాత క్రమంగా స్కోరుబోర్డును ముందుకు నడిపించారు. 176 బంతులు ఎదుర్కొన్న పుజారా 50 పరుగులతో అద్భుతమైన అర్ధశతకం సాధించారు. ఆ ఇన్నింగ్స్‌లో ఆయనతో పాటు అప్పటి కెప్టెన్ విరాట్ కోహ్లీ (ఎఅతీఫ్ ఖశీష్ఠశ్రీఅ -- 54 పరుగులు) మాత్రమే రాణించగా, మిగిలిన వారెవరూ 30 పరుగుల మార్కును దాటలేకపోయారు. వీరిద్దరి పోరాటంతో భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 187 పరుగులు చేసింది. బదులుగా దక్షిణాఫ్రికా 194 పరుగులు చేసి 7 పరుగుల స్వల్ప ఆధిక్యం సాధించింది. రెండో ఇన్నింగ్స్‌లో భారత్ 247 పరుగులు చేసి 241 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించగా, ప్రత్యర్థిని 177 పరుగులకే కుప్పకూల్చి 63 పరుగుల తేడాతో

20 ఏళ్ల పెట్టుబడి ప్రణాళిక.. దేనికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి..?



భవిష్యత్తు కోసం పెట్టుబడులు పెట్టడం అంటే ప్రతి నెల కొంత మొత్తాన్ని సేవింగ్స్‌లోకి మళ్లించడం మాత్రమే కాదు. ఏ లక్ష్యం కోసం ఎంత డబ్బు అవసరం? ఆ డబ్బు ఎప్పుడు అవసరం? అందుకోసం ఇప్పటి నుంచి ఎంత పెట్టుబడి చేయాలి? అనే విషయాలను ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకోవడం చాలా ముఖ్యం. 20 ఏళ్ల వంటి దీర్ఘకాలిక ప్రణాళికలో ఈ విధానం మరింత ఉపయోగకరంగా ఉంటుంది. రాబోయే 20 ఏళ్లలో ఎదురయ్యే ప్రధాన ఆర్థిక అవసరాలను ముందుగా రాసుకోవాలి.
భారీ లక్ష్యాలకు ప్రాధాన్యత
20 ఏళ్లకు రూపొందించే పెట్టుబడి ప్రణాళికలో.. ముందుగా భారీ లక్ష్యాలకు ప్రధాన్యత ఇవ్వాలి. ఇల్లు కొనడం, పిల్లల ఉన్నత విద్య, పిల్లల వివాహం, రిటైర్మెంట్ వంటి భారీ లక్ష్యాలను ఇందులో చేర్చాలి. ప్రతి లక్ష్యానికి ఒక నిర్దిష్ట మొత్తాన్ని, దాన్ని సాధించాల్సిన తేదీని నిర్ణయించుకోవాలి.
అన్ని లక్ష్యాల కోసం ఒకే పెట్టుబడి బకెట్‌ను ఉపయోగించడం కంటే ఒక్కో లక్ష్యానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం మంచిది. సాధారణంగా ఏడాదిలోపు అవసరమయ్యే లక్ష్యాలను స్వల్పకాలికంగా, 1--8 ఏళ్ల మధ్య లక్ష్యాలను మధ్యకాలికంగా, 8 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ సమయం ఉన్న లక్ష్యాలను దీర్ఘకాలికంగా పరిగణించవచ్చు.
ద్రవ్యోల్బణాన్ని మర్చిపోవద్దు
ఈ రోజు ఒక లక్ష్యానికి అవసరమయ్యే మొత్తం, 10 లేదా 15 ఏళ్ల తర్వాత అదే మొత్తంగా ఉండకపోవచ్చు. విద్య, ఇల్లు, వైద్యం వంటి ఖర్చులు కాలక్రమంలో పెరిగే అవకాశం ఉంటుంది. అందువల్ల భవిష్యత్ లక్ష్యాన్ని లెక్కించేటప్పుడు ద్రవ్యోల్బణాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలి.
తక్కువ కాలంలో అవసరమయ్యే డబ్బుకు స్థిరత్వం, లిక్విడిటీకి ప్రాధాన్యత ఇవ్వాలి. మరోవైపు 15--20 ఏళ్ల తర్వాత అవసరమయ్యే డబ్బుకు మార్కెట్ హెచ్చుతగ్గులను తట్టుకునేంత సమయం ఉంటుంది. కాబట్టి పెట్టుబడి ఎంపికలో లక్ష్య కాలవ్యవధి, రిస్క్ తీసుకునే సామర్థ్యం, వ్యక్తిగత పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాలి. వివిధ ఆస్తి వర్గాల్లో పెట్టుబడులు విభజించడం ద్వారా రిస్క్‌ను కొంత మేర తగ్గించుకోవచ్చు, అయితే నష్టాల అవకాశాన్ని పూర్తిగా తొలగించలేం.
రిటైర్మెంట్‌కు ప్రత్యేక స్థానం
ఇల్లు, పిల్లల చదువు వంటి సమీప లక్ష్యాల మధ్య రిటైర్మెంట్ కోసం పెట్టుబడిని వాయిదా వేయకూడదు. 20 ఏళ్ల ఆర్థిక ప్రణాళికలో రిటైర్మెంట్ లక్ష్యానికి ముందుగానే స్థానం కల్పించాలి. దీర్ఘకాలిక రిటైర్మెంట్ పొదుపు కోసం కూడా ఒక ఎంపికగా పరిగణించవచ్చు.
ప్రతి ఏడాది ప్రణాళికను సమీక్షించాలి
పెట్టుబడి ఎంత రాబడి ఇచ్చిందనే దానికంటే, అది నిర్దేశించిన ఆర్థిక లక్ష్యానికి చేరువ చేస్తుందా లేదా అనేది ముఖ్యం. కనీసం ఏడాదికి ఒకసారి ప్రణాళికను సమీక్షించాలి. ఆదాయం, ఖర్చులు, కుటుంబ పరిస్థితులు లేదా ఉద్యోగంలో మార్పులు వచ్చినప్పుడు కూడా పెట్టుబడి ప్రణాళికను సవరించాలి.
ఆదాయం పెరిగినప్పుడు పెట్టుబడినీ పెంచాలి
20 ఏళ్ల ప్రణాళికను ప్రారంభించిన మొత్తంతోనే కొనసాగించాల్సిన అవసరం లేదు. ఆదాయం పెరిగే కొద్దీ పెట్టుబడిని కూడా

ఆఫ్ఘనిస్తాన్‌పై టీమిండియా ఘన విజయం.. 2-0తో సిరీస్ కైవసం!



ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన రెండో టీ20లో టీమిండియా అద్భుత ప్రదర్శనతో ఆఫ్ఘనిస్తాన్‌ను 7 వికెట్ల తేడాతో చిత్తు చేసింది. తొలుత భారత బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి ఆఫ్ఘనిస్తాన్‌ను 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 159 పరుగులకే పరిమితం చేశారు. అనంతరం భారత ఓపెనర్లు సంజు సామ్సన్, అభిషేక్ శర్మ ఆకాశమే హద్దుగా చెలరేగడంతో లక్ష్యాన్ని కేవలం 14.5 ఓవర్లలోనే ఛేదించింది. ఈ విజయంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 2-0తో తిరుగులేని ఆధిక్యం సాధించి సిరీస్‌ను కైవసం చేసుకుంది. సిరీస్‌లో చివరి మ్యాచ్ సెప్టెంబర్ 17న జరగనుందినితీష్ రెడ్డి, అర్ష్‌దీప్ విజృంభణటాస్ గెలిచిన భారత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ తొలుత ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. భారత బౌలర్లు ఆ నిర్ణయం సరైనదేనని ఆరంభం నుంచే నిరూపించారు. రెండో ఓవర్‌లోనే అర్ష్‌దీప్ సింగ్.. రహ్మనుల్లా గుర్బాజ్‌ను పెవిలియన్‌కు పంపి ఆఫ్ఘనిస్తాన్‌కు తొలి షాక్ ఇచ్చాడు. అయితే కెప్టెన్ ఇబ్రహీం జద్రాన్ దూకుడుగా బ్యాటింగ్ చేశాడు. బుమ్రా, అర్ష్‌దీప్, అక్షర్ పటేల్, రవి బిష్ణోయ్ బౌలింగ్‌లో బౌండరీలు బాదుతూ 37 పరుగులు సాధించాడు. కానీ భారత స్పిన్నర్లు ఒత్తిడి పెంచడంతో ఆఫ్ఘన్ బ్యాటింగ్ తడబడింది.నితీష్ కుమార్ రెడ్డి తన మొదటి బంతికే ప్రమాదకరంగా మారిన జద్రాన్‌ను బిష్ణోయ్ చేతికి క్యాచ్ ఇచ్చేలా చేశాడు. అనంతరం బిష్ణోయ్.. సెదిఖుల్లా అటల్‌ను అవుట్ చేశాడు. నితీష్ బౌలింగ్‌లో గుల్బదిన్ నైబ్ క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. దర్విష్ రసూలీ, అజ్మతుల్లా ఉమర్జాయ్ కూడా ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయారు. చివర్లో రషీద్ ఖాన్ 28 పరుగులు చేయడంతో ఆఫ్ఘనిస్తాన్ స్కోరు 159 పరుగులకు చేరింది. భారత్ తరఫున నితీష్ కుమార్ రెడ్డి 24 పరుగులకు 3 వికెట్లు పడగొట్టి అద్భుతంగా రాణించాడు. అర్ష్‌దీప్ సింగ్ 2 వికెట్లు తీశాడు. జస్ప్రీత్ బుమ్రా, రవి బిష్ణోయ్, అక్షర్ పటేల్ తలో వికెట్ తీసుకున్నారు.ఆకాశమే హద్దుగా చెలరేగిన సంజు, అభిషేక్160 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియాకు ఓపెనర్లు సంజు సామ్సన్, అభిషేక్ శర్మ అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. క్రీజులోకి వచ్చినప్పటి నుంచే ఫోర్లు, సిక్సర్లతో ఆఫ్ఘన్ బౌలర్లపై విరుచుకుపడ్డారు. ఈ జోడీ కేవలం 6.2 ఓవర్లలోనే 88 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. అభిషేక్ శర్మ 19 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్సర్లతో 39 పరుగులు చేసి మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు.మరోవైపు సంజు సామ్సన్ మరింత దూకుడుగా ఆడాడు. కేవలం 22 బంతుల్లోనే 7 ఫోర్లు, 4 సిక్సర్లతో 57 పరుగులు చేశాడు. 259.09 స్ట్రైక్‌రేట్‌తో సంజు ఆడిన ఇన్నింగ్స్ భారత విజయాన్ని మరింత సులభం చేసింది. అనంతరం ఇషాన్ కిషన్ బాధ్యతాయుతంగా ఆడుతూ 38 పరుగులతో అజేయంగా నిలిచాడు. తిలక్ వర్మ 15 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. దీంతో భారత్ 14.5 ఓవర్లలోనే 3 వికెట్లు కోల్పోయి

పీఎఫ్‌పై కేంద్ర ప్రభుత్వం సూపర్ న్యూస్.. ఇకపై రూ.25 వేలు.. త్వరలో నిర్ణయం..!




దేశంలో ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగాలు చేసేవారికి ఊరట కలిగించేలా కేంద్ర ప్రభుత్వం కొత్త నిర్ణయానికి శ్రీకారం చుడుతోంది. ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్(జ్రూఖీ) పథకం పరిధిని మరింత విస్తరించేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటివరకు పీఎఫ్ కనీస శాలరీ లిమిట్ రూ.15 వేలు మాత్రమే ఉంది. దీంతో రూ.15 వేలు శాలరీ ఉన్నవారు ఖచ్చితంగా పీఎఫ్‌లో చేరాల్సి ఉంటుంది. ఆ పైన వేతనం పొందేవారు స్వచ్ఛందంగా ఇందులో చేరవచ్చు. యజమాని, ఉద్యోగి అంగీకారంతో పీఎఫ్ పరిధిలో చేరవచ్చు. దీంతో అధిక జీతం పొందేవారు పీఎఫ్ ప్రయోజనాలకు దూరమవుతున్నారు. దీంతో పీఎఫ్ వేతన పరిమితిని పెంచాలనే డిమాండ్లు ఎప్పటినుంచో వినిపిస్తుండగా.. ఇప్పుడు కేంద్రం ఎట్టకేలకు దిగొచ్చింది.
రూ.25 వేలకు వేతన పరిమితి పెంపు..!
పీఎఫ్ శాలరీ లిమిట్‌ను రూ.25 వేలకు పెంచేందుకు కేంద్ర ఆర్థికశాఖ ఆమోదం తెలిపినట్లు తెలుస్తోంది. అయితే కేంద్ర ఆర్థికశాఖ ఈ ప్రతిపాదనను కేబినెట్ ముందు ఉంచనుంది. కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిన తర్వాత కొత్త వేతన పరిమితి అమల్లోకి వస్తుంది. వేతన పరిమితి పెంచడం వల్ల చాలామంది ఉద్యోగులు పెన్షన్ పరిధిలోకి రానున్నారు. రిటైర్మెంట్ తర్వాత ప్రతీనెలా పెన్షన్ ప్రయోజనాలు అందుకోనున్నారు. వేతన పరిమితి పెరగడం వల్ల పెన్షన్ కూడా పెరుగుతుంది. ప్రస్తుత వేతన పరిమితి రూ.15 వేలుగా ఉండటంతో.. 12 శాతం చొప్పున లెక్కిస్తే రూ.1800 కట్ అవుతుంది. దీని ప్రకారం పెన్షన్ చెల్లింపులు లెక్కిస్తారు. పెన్షన్ = (సగటు జీతం ఇ సర్వీసు కాలం)/70 ప్రాతిపదికన పెన్షన్ లెక్కిస్తారు.10 ఏళ్ల సర్వీసుకు ఎంత పెన్షన్ వస్తుంది..
ఒక వ్యక్తి 10 ఏళ్లు ఉద్యోగం చేస్తే ప్రస్తుతం ఉన్న రూ.15 వేల వేతన పరిమితి ప్రకారం రూ.2,143 పెన్షన్ వస్తుంది. అదే రూ.25 వేలకు పెంచితే రూ.3,571కి పెరుగుతుంది. ఇక 20 ఏళ్లు ఉద్యోగం చేసినవారికి ప్రస్తుతం రూ.4,714 అందుతుంది. రూ.25 వేలకు పెరిగే రూ.7,857కు పెన్షన్ అమౌంట్ పెరుగుతుంది. ఇక 30 ఏళ్ల సర్వీస్ పూర్తి చేసినవారికి ప్రస్తుత రూ.15 వేల లిమిట్ ప్రకారం రూ.6,857 అందుతుంది. రూ.25 వేలకు పెరిగితే రూ.11,429కి పెరుగుతుంది. వేతన పరిమితి పెరగడం వల్ల పెన్షన్ అమౌంట్ కూడా పెరగనుంది. దీని వల్ల రిటైర్మెంట్ తర్వాత పెన్షన్ ప్రతీ నెలా అధిక మొత్తంలో పొందవచ్చు. అయితే ప్రస్తుతం కనీస పెన్షన్ రూ.వెయ్యిగా ఉండగా.. దీనిని రూ.5 వేలకు పెంచాలనే డిమాండ్లు ఉద్యోగాల సంఘాల



'ఇరుముడి' తర్వాత మళ్లీ స్కూలుకెళ్లిన బేబీ నక్షత్ర

మాస్ మహారాజా రవితేజ హీరోగా నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ 'ఇరుముడి'. శివ నిర్వాణ తెరకెక్కించిన ఈ డివోషినల్ థ్రిల్లర్ లో చైల్డ్ ఆర్టిస్ట్ బేబీ నక్షత్ర కూడా ఓ కీలక పాత్ర పోషించింది. రవితేజ కూతురు మణెమ్మ పాత్రలో ఎంతో అద్భుతంగా నటించి విమర్శకుల ప్రశంసలు అందుకుంది.తెలుగు సినిమా ఇండస్ట్రీ హిస్టరీలోనే ఓ ట్రెండ్ సెట్టర్ గా నిలిచింది 'ఇరుముడి' సినిమా. చాలా తక్కువ బడ్జెట్ తో తెరకెక్కిన ఈ సినిమా రూ.100 కోట్లకు పైగా లాభాలు తెచ్చిపెట్టింది. తద్వారా ఈ ఘనత సాధించిన అతి కొద్ది సినిమాల్లో ఒకటిగా ఇరుముడి నిలిచింది. థియేటర్లలో ఈ సినిమా రిలీజై నెల రోజులు సమీపిస్తున్నా, ఓటీటీ స్ట్రీమింగ్ డేట్ అధికారికంగా ప్రకటించినా థియేటర్లలో ఇరుముడి హవా అసలు తగ్గడం లేదు. ఇప్పటికే ఈ సినిమా కలెక్షన్లు రూ. 250 కోట్లకు చేరువగ ఉన్నాయి. ఇక ఈ శుక్రవారమే (సెప్టెంబర్ 18)నే ఈ సినిమా ఓటీటీ ప్రేక్షకులనూ అలరించేందుకు సిద్ధమైంది. శివ నిర్వాణ తెరకెక్కించిన ఈ సినిమాలో రవితే జసరసన ప్రియా భవానీ శంకర్ హీరోయిన్ గా యాక్ట్ చేసింది. అలాగే రవితేజ కూతురు మణెమ్మ పాత్రలో బేబీ నక్షత్ర అద్భుతంగా నటించింది. చిన్న వయసులోనే ఈ పాప తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుందని ప్రశంసలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా తండ్-రీకూతురు సెంటిమెంట్ సన్నివేశాల్లో నక్షత్ర నటనకు మంచి ప్రశంసలు దక్కాయి.ఇరుముడి బ్లాక్ బస్టర్ నేపథ్యంలో ఇప్పుడీ మణెమ్మ (నక్షత్ర) పేరు నెట్టింట మార్మోగుతుంది. ఈ నేపథ్యంలో తాజాగా నక్షత్ర చదువుతున్న పాఠశాల యాజమాన్యం ఆమె విజయాన్ని మాస్ మహారాజా రవితేజ హీరోగా నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ 'ఇరుముడి'. శివ నిర్వాణ తెరకెక్కించిన ఈ డివోషినల్ థ్రిల్లర్ లో ఫైల్డ్ ఆర్టిస్ట్ బేబీ నక్షత్ర కూడా ఓ కీలక పాత్ర పోషించింది. రవితేజ కూతురు మణెమ్మ పాత్రలో ఎంతో అద్భుతంగా నటించి విమర్శకుల ప్రశంసలు అందుకుంది. గ్రాండ్ గా సెలబ్రేట్ చేసింది. ఈ సందర్భంగా స్కూల్‌లో నక్షత్రతో కేక్ కట్ చేయించి ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు ఆమెను అభినందించారు. అందరూ చిన్నారి నక్షత్ర యాక్టింగ్ పై ప్రశంసల వర్షం కురిపించారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కాగా బేబీ నక్షత్ర ప్రస్తుతం కన్నూర్‌లోని కడంబూర్ హయ్యర్ సెకండరీ స్కూల్‌లో 7వ తరగతి చదువుతోంది.జంటగా వినాయక చవితి పూజ చేసిన ఈషా రెబ్బా, తరుణ్ భాస్కర్..ఇరముడి సినిమా విషయానికి వస్తే.. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీ బడ్జెట్‌తో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ సినిమాను నిర్మించారు. సాయికుమార్, అజయ్ ఘోష్, రమేష్ ఇందిర, స్వాసిక తదితరులు కీలక పాత్రలు పోషించారు. జీవీ ప్రకాశ్ కుమార్ ఈ సినిమాకు సంగీతం అందించారు. కాగా ఇప్పటికీ థియేటర్లలో హౌస్ ఫుల్ కలెక్షన్లతో ఆడుతోన్న ఇరుముడి సినిమా ఈ శుక్రవారం (సెప్టెంబర్ 18) నుంచే ఓటీటీలోకి రానుంది. ఈ విషయాన్ని నెట్ ఫ్లిక్స్ సంస్థ ఇదివరకే అధికారికంగా ప్రకటించింది. తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లోనూ ఇరుముడి సినిమా అందుబాటులోకి రానుంది.



ఒకే ఒక్క సినిమా.. విపరీతమైన క్రేజ్ తెచ్చిపెట్టింది

సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకోవడం అంత ఈజీ కాదు. ప్రతిభతో పాటు అదృష్టం, సరైన కథ, ఆకట్టుకునే పాత్ర.. ఇలా ఎన్నో అంశాలు కలిసొస్తేనే కథానాయికలకు మంచి క్రేజ్ దక్కుతుంది. అయితే, ప్రస్తుత రోజుల్లో పరిస్థితులు కాస్త మారిపోయాయి. ఒక్క సినిమాతోనే ప్రేక్షకుల మనసుల్లో స్థానం సంపాదించుకుంటున్న హీరోయిన్లు చాలామంది ఉన్నారు. ముఖ్యంగా సోషల్ మీడియా ప్రభావంతో కొందరు భామలు ఒక్క పాటతోనే ఓవర్‌నైట్ సెన్సేషన్లుగా మారుతున్నారు.అలాంటి బ్యూటీల జాబితాలోకి వచ్చిన అందాల తార దివ్య భారతి కూడా ఒకరు. తొలి సినిమాతోనే యూత్‌లో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ ముద్దుగుమ్మ.. ఇప్పుడు కోలీవుడ్‌తో పాటు టాలీవుడ్‌లోనూ తన అదృష్టాన్ని పరీక్షించుకుంటోంది. ఇంతకీ ఈ అమ్మడు ఎవరు? ఆమె సినీ ప్రయాణం ఎలా సాగింది? తెలుసుకుందాం. దివ్య భారతి తమిళ సినిమా 'బ్యాచిలర్'తో కథానాయికగా పరిచయమైంది. జీవీ ప్రకాశ్ కుమార్ హీరోగా నటించిన ఈ చిత్రానికి సతీష్ సెల్వకుమార్ దర్శకత్వం వహించారు.అలాంటి బ్యూటీల జాబితాలోకి వచ్చిన అందాల తార దివ్య భారతి కూడా ఒకరు. తొలి సినిమాతోనే యూత్‌లో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ ముద్దుగుమ్మ.. ఇప్పుడు కోలీవుడ్‌తో పాటు టాలీవుడ్‌లోనూ తన అదృష్టాన్ని పరీక్షించుకుంటోంది. ఇంతకీ ఈ అమ్మడు ఎవరు? ఆమె సినీ ప్రయాణం ఎలా సాగింది? తెలుసుకుందాం. దివ్య భారతి తమిళ సినిమా 'బ్యాచిలర్'తో కథానాయికగా పరిచయమైంది. జీవీ ప్రకాశ్ కుమార్ హీరోగా నటించిన ఈ చిత్రానికి సతీష్ సెల్వకుమార్ దర్శకత్వం వహించారు.రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ సినిమాలో దివ్య భారతి తన నటనతో పాటు గ్లామర్‌తోనూ ప్రేక్షకులను ఆకట్టుకుంది. తొలి సినిమాతోనే ఈ బ్యూటీకి మంచి పాపులారిటీ వచ్చింది. ముఖ్యంగా సినిమాలోని పాటలు, రొమాంటిక్ సన్నివేశాలు యువతను ఆకట్టుకోవడంతో దివ్య భారతి పేరు సోషల్ మీడియాలోనూ మార్మోగింది. 'బ్యాచిలర్' సినిమాలోని కొన్ని పాటలు అప్పట్లో బాగా పాపులర్ అయ్యాయి. అందులో దివ్య భారతి కనిపించిన తీరు, ఆమె స్క్రీన్ ప్రజెన్స్ యువతను ఆకర్షించాయి. దీంతో ఈ అమ్మడికి సోషల్ మీడియాలో అభిమానుల సంఖ్య పెరిగింది.రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ సినిమాలో దివ్య భారతి తన నటనతో పాటు గ్లామర్‌తోనూ ప్రేక్షకులను ఆకట్టుకుంది. తొలి సినిమాతోనే ఈ బ్యూటీకి మంచి పాపులారిటీ వచ్చింది. ముఖ్యంగా సినిమాలోని పాటలు, రొమాంటిక్ సన్నివేశాలు యువతను ఆకట్టుకోవడంతో దివ్య భారతి పేరు సోషల్ మీడియాలోనూ మార్మోగింది. 'బ్యాచిలర్' సినిమాలోని కొన్ని పాటలు అప్పట్లో బాగా పాపులర్ అయ్యాయి. అందులో దివ్య భారతి కనిపించిన తీరు, ఆమె స్క్రీన్ ప్రజెన్స్ యువతను ఆకర్షించాయి. దీంతో ఈ అమ్మడికి సోషల్ మీడియాలో అభిమానుల సంఖ్య

జర్దస్త్ నరేష్ ఏజ్ ఎంతో తెలుసా? ఎట్టకేలకు సీక్రెట్ బయటపెట్టిన ఆటో రామ్ ప్రసాద్



బిగ్ బాస్ తెలుగు సీజన్ 10 ఆసక్తికరంగా సాగుతోంది. బ్లూ వర్సెస్ రెడ్ (సెలబ్రిటీ వర్సెస్ కామనర్స్) గొడవలు, టాస్కులతో ఆడియెన్స్ కు మంచిగానే ఎంటర్ టైన్మెంట్ అందుతోంది. సెప్టెంబర్ 07న ప్రారంభమైన ఈ రియాలిటీ షో ఇప్పటికే మొదటి వారం పూర్తి చేసుకుంది. ఇప్పుడు సక్సెస్ ఫుల్ గా రెండో వారంలోకి కూడా అడుగు పెట్టారు. కాగా బిగ్ బాస్ 10లో మొత్తం 16 మంది కంటెస్టెంట్స్ అడుగు పెట్టగా ఇప్పటికే ఇద్దరూ ఎలిమినేట్ అయ్యి బయటకు వెళ్లిపోయారు. కాగా ప్రస్తుతం బిగ్ బాస్ షోలో టాప్ కంటెస్టెంట్స్ గా కొనసాగుతోన్న వారిలో ఆటో రామ్ ప్రసాద్, పొట్టి నరేష్ కూడా ఉన్నారు. జబర్దస్త్ లో స్టార్ కమెడియన్లుగా సత్తా చాటిన వారు ఇప్పుడు బిగ్ బాస్ 10లో తమ అదృష్టం పరీక్షించుకుంటున్నారు. తమదైన ఆట, మాట తీరుతో బిగ్ బాస్ ఆడియెన్స్ ను మెప్పించే ప్రయత్నం చేస్తున్నారు. ఇదిలా ఉంటే పొట్టిగా కనిపించే నరేష్ వయసు ఎంత ఉంటుందోనని తెలుసుకోవాలని చాలా మంది ఆసక్తి చూపిస్తున్నారు. అయితే నరేష్ ఎప్పుడూ కూడా తన ఏజ్ బయట పెట్టకుండా జాగ్రత్త పడుతూ వచ్చాడు. జబర్దస్త్ తో పాటు శ్రీదేవీ డ్రామా కంపెనీ తదితర టీవీ షోల్లో నరేష్ చేసినప్పటికీ ఎప్పుడూ కూడా తన ఏజ్ గురించి మాట్లాడలేదు నరేష్. చివరకు తన తోటి యాక్టర్స్ కూడా ఈ విషయం గురించి మాట్లాడలేదు. అయితే ఎట్టకేలకు పొట్టి నరేష్ ఏజ్ సీక్రెట్ బయటపడింది.బిగ్ బాస్ 10 రీసెంట్ ఎపిసోడ్ లో భాగంగా ఆటో రామ్ ప్రసాద్, పొట్టి నరేష్ వయసు బయట పెట్టాడు. ' నరేష్ అందరికీ చిన్నవాడిగా కనిపిస్తాడు. కానీ అతడు చిన్నోడేం కాదు.. వీడి వయసు అక్షరాలా 28 ఏళ్లు. పైగా ఇంట్లో పెళ్లి సంబంధాలు కూడా చూస్తున్నారు' అని రామ్ ప్రసాద్ చెప్పుకొచ్చాడు. దీంతో అందరూ ఆశ్చర్యపోతున్నారు. పొట్టిగా ఉండే నరేష్ వయసు ఇంతా ? అంటూ సోషల్ మీడియాలో కామెంట్స్ పెడుతున్నారు. కాగా 28 ఏళ్ల నరేష్ కు పెళ్లి సంబంధాలు చూస్తున్నారని ఆటో రామ్ ప్రసాద్ హింట్ ఇచ్చాడు. అంటే బిగ్ బాస్ నుంచి బయటకు వచ్చిన తర్వాత ఈ జబర్దస్త్ కమెడియన్

పల్లెటూరి ప్రేమకథతో మెప్పించడానికి రెడీ.



చిన్నసినిమాలు ప్రస్తుతం బాక్సాఫీస్ దగ్గర దుమ్మురేపుతున్నాయి, కంటెంట్ ను నమ్ముకొని విడుదలవుతున్న సినిమాలు మంచి విజయాలను సాధిస్తున్నాయి. ఇప్పటికే చాలా చిన్న సినిమాలు సూపర్ హిట్ గా నిలిచాయి. ఇప్పుడు ఓ ఆసక్తికర సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. మహారత్న ప్రొడక్షన్స్, ఎస్‌కే పిక్చర్స్, వనిల్లా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌లపై చందు శ్రీనివాస్, సురేష్ కొండేటి, మమత దేవేంద్ర ఎం సంయుక్తంగా నిర్మించిన చిత్రం 'ప్రేమనే ఊరిలో'. ఈ సినిమాకి మనోజ్ కుమార్ కథ, కథనం, దర్శకత్వం వహించారు. శ్రీరామ్, రమిక శివు, తపస్విని పూనాచ, రంగాయణ రఘు తదితరులు కీలక పాత్రల్లో నటించారు.ఇప్పటికే ఈ మూవీ టీజర్‌ను రిలీజ్ చేయగా అందరిలోనూ ఇంట్రెస్ట్‌ను క్రియేట్ చేసింది. అలాగే తాజాగా ఈ సినిమా నుంచి విడుదలైన పాటలు ప్రేక్షకుల నుండి మంచి రెస్పాన్స్ పొందాయి. సెప్టెంబర్ 25న ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా థియేటర్స్ లో విడుదలకు సిద్ధమైంది. కేజీఎఫ్, కాంతారా వంటి చిత్రాలకు డైలాగ్స్ అందించిన హనుమాన్ చౌదరి ఈ చిత్రానికి సంభాషణలు రాశారు. ప్రముఖ గేయ రచయిత రాంబాబు గోసాల పాటలను రచించారు.సునద్ గౌతమ్ సంగీతం అందిస్తుండగా, రాజ్‌కాంత్ ఎస్.కె సినిమాటోగ్రఫీ, హర్షిత్ ప్రభు ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కథ, ప్రేమ, భావోద్వేగాలు,



: మేడమ్ సార్ మేడమ్ అంతే..! మెంటలెక్కిస్తున్న అర్జున్ రెడ్డి భామ

సినిమాల్లో కొందరు హీరోయిన్లుగా కాకుండా సహాయ నటీమణులుగా మెరిసిపోతూ ప్రేక్షకుల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకుంటారు. తమ అందం, నటనతో ఆకట్టుకునే ఇలాంటి నటీమణులు ఒక్కోసారి కథానాయికల కంటే ఎక్కువగా గుర్తుండిపోతారు. అలాంటి వారిలో నటి అదితి మ్యాకల్ కూడా ఒకరు. ఈమె పేరు చెప్పగానే చాలామంది సినీ ప్రేక్షకులకు విజయ్ దేవరకొండ నటించిన సూపర్‌హిట్ మూవీ అర్జున్ రెడ్డి గుర్తుకొస్తుంది.సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో తెరకెక్కిన అర్జున్ రెడ్డి సినిమా తెలుగు చిత్ర పరిశ్రమలో సంచలనం సృష్టించింది. ఈ సినిమాతో విజయ్ దేవరకొండకు స్టార్ హీరోగా భారీ క్రేజ్ వచ్చింది. దర్శకుడిగా సందీప్ రెడ్డి వంగా కూడా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందారు. ఈ చిత్రంలో నటించిన పలువురు నటీనటులు సైతం తమ పాత్రలతో ప్రేక్షకులకు దగ్గరయ్యారు. అలా అర్జున్ రెడ్డి సినిమాలో విజయ్ దేవరకొండ ఫ్రెండ్ పాత్రలో కనిపించి మెప్పించిన నటి అదితి మ్యాకల్.సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో తెరకెక్కిన అర్జున్ రెడ్డి సినిమా తెలుగు చిత్ర పరిశ్రమలో సంచలనం సృష్టించింది. ఈ సినిమాతో విజయ్ దేవరకొండకు స్టార్ హీరోగా భారీ క్రేజ్ వచ్చింది. దర్శకుడిగా సందీప్ రెడ్డి వంగా కూడా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందారు. ఈ చిత్రంలో నటించిన పలువురు నటీనటులు సైతం తమ పాత్రలతో ప్రేక్షకులకు దగ్గరయ్యారు. అలా అర్జున్ రెడ్డి సినిమాలో విజయ్ దేవరకొండ ఫ్రెండ్ పాత్రలో కనిపించి మెప్పించిన నటి అదితి మ్యాకల్.సినిమాలో ఆమె కనిపించిన తీరు, నటన ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. దీంతో ఈమెకు మంచి గుర్తింపు లభించింది. అదితి మ్యాకల్‌కు చిన్నతనం నుంచే కళలపై ఆసక్తి ఉండేది. ఆమె చిన్న వయసులోనే కూచిపూడిని అభ్యసించి పలు ప్రదర్శనలు ఇచ్చినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సును కూడా పూర్తి చేసింది. ఫ్యాషన్ రంగంపై ఆసక్తితో పలు ఫ్యాషన్ షోలలో పాల్గొంది. కళలపై ఉన్న ఇష్టంతో పాటు సినిమాలపై ఉన్న మక్కువ ఆమెను నటన వైపు అడుగులు వేయించేలా చేసింది. మొదట యూట్యూబ్ వెబ్‌సిరీస్‌లు, షార్ట్ ఫిలిమ్స్‌లో నటిస్తూ తన ప్రతిభను చాటుకుంది.సినిమాలో ఆమె కనిపించిన తీరు, నటన ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. దీంతో ఈమెకు మంచి గుర్తింపు లభించింది. అదితి మ్యాకల్‌కు చిన్నతనం నుంచే కళలపై ఆసక్తి ఉండేది. ఆమె చిన్న వయసులోనే కూచిపూడిని అభ్యసించి పలు ప్రదర్శనలు ఇచ్చినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సును కూడా పూర్తి చేసింది. ఫ్యాషన్ రంగంపై ఆసక్తితో పలు ఫ్యాషన్ షోలలో పాల్గొంది. కళలపై ఉన్న ఇష్టంతో పాటు సినిమాలపై ఉన్న మక్కువ ఆమెను నటన వైపు అడుగులు వేయించేలా చేసింది. మొదట యూట్యూబ్ వెబ్‌సిరీస్‌లు, షార్ట్ ఫిలిమ్స్‌లో నటిస్తూ తన ప్రతిభను చాటుకుంది.అదితి మ్యాకల్ పాప పి సుశీల, ముద్దపప్పు ఆవకాయ్, పాష్ పోరీస్ వంటి ప్రాజెక్టుల్లో నటించింది. ఆ తర్వాత సినిమాల్లోనూ అవకాశాలు అందుకుంది. అర్జున్ రెడ్డితో పాటు అమీ తుమీ, రాధ, మిఠాయ్, దెబ్బకు ఠా.. దొంగల ముఠా, నేనులేని నా

Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters ,
rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.